నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శుక్రవారం 29 ఆగస్టు 2025 పేజీలు 11

### బాధితులకు మెరుగైన

# వైద్య సదుపాయం కల్పిస్తాం

### పీఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ఆస్బెస్టాస్ కాలనీ లో ప్రమాదవశాత్తు సిలిండర్ పేలి ధ్వంసం అయిన భవనం ను సంఘటన స్థలంలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు సిలిండర్ గ్యాస్ లీకు అయ్యి తెల్లవారుజామున భారీ పేలుడు సంభవించింది అని అన్నారు. ఇలాంటి సంఘటన జరగడం చాలా దురదృష్టకరం అని అన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం ప్రభుత్వం ద్వారా అందిస్తామని తెలిపారు.ఈ ఘటనలో భవనం భారీగా ధ్వంసం అవ్వగా, 7 మంది తీవ్ర గాయాలు అయ్యా అన్నారు. బాధితుల కు నా ప్రగాఢ సానుభూతి ని తెలియచేస్తున్నాను అని గాంధీ పేర్కొన్నారు.

మిగతా 2లో

# ఖైరతాబాద్ వినాయకుడికి ప్రత్యేక పూజలు

### నిర్వహించిన నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వినాయక నవరాత్రి ఉత్సవాల ను పురస్కరించుకుని గురువారం నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ప్రత్యేకంగా ఖైరతాబాద్‌లోని అతి భారీ వినాయకుడిని సందర్శించి, వినాయకుడికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖైరతాబాద్ బడా గణేష్ విగ్రహాన్ని ప్రతిష్ఠించిన రెండో రోజు వినాయకుడిని సందర్శించడం అనావాయితగా వస్తోందని,తాను గత 25 సంవత్సరాలుగా ప్రజలందరితో పరిచయంలో ఉన్నానని,తాను సెంట్రల్ జోన్ డి.సి.పి.గా,ట్రాఫిక్ అడిషనల్ కమీషనర్, గా,హైదరాబాద్ పోలీస్ కమీషనర్‌గా ఇప్పటివరకు 11సార్లు గణేష్ నిమజ్జనం బందోబస్తులు నిర్వహించినట్లు ఆయన చెప్పారు. సెప్టెంబరు,6,2025న గణేష్ విగ్రహాల నిమజ్జనానికి పోలీసుల తరపున అన్ని భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఉత్సవాల నిర్వాహకులు,భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి,వివిధ ప్రభుత్వ శాఖలతో సమన్వయ సమావేశాలు నిర్వహించామ,సుమారు

మిగతా 2లో

# ఎక్కడి చెత్త అక్కడే..!




హయత్ నగర్, మేజర్ న్యూస్ః అసలే వానాకాలం.., ఆపై సీజనల్ వ్యాధులు ప్రభావం ఎక్కువగా ఉంటుంది. అనారోగ్యానికి గురైన రోగులు దవాఖానకు వచ్చే ప్రాంతం, ఆరోగ్యం బాగు చేయించుకునేందుకు వచ్చే రోగులకు మరిన్ని రోగాలు వెంబడించేలా ఎక్కడి చెత్త అక్కడే ఉండడంతో ఆస్పత్రికి వచ్చేందుకు రోగులు కూడా భయాందోళన చెందుతున్నారు. నిత్యం వేలాది మంది వచ్చే హయత్ నగర్ ప్రభుత్వ కార్యాలయాలు ఉండే చేటు కావడంతో ప్రజలు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హయత్ నగర్ మండలాఫీస్ ప్రాంగంణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పక్కనే ఉన్న పెద్ద గేటు వైపు చెత్తా చెదారంతో నిండి ఉంది. ప్రతి వారం మార్కెట్ నిర్వహించినా, వెంటనే చెత్తను తొలగించకపోవడంతో చెత్తకుప్ప తయారైంది. పైగా వర్షాకాలం కావడంతో ఆ చెత్త అంతా మురిగి వాసన మొదలైంది. ఇదే ప్రాంతంలో తహసీల్దార్, ఎంఈవో, ఎంపీడీవో ఆఫీస్‌లతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. దీంతో నిత్యం ఇక్కడకు వేలాది మంది ప్రజలు వస్తూ ఉంటారు. ఇలా చెత్త కుప్పలు ఎక్కడివక్కడ ఉంటే దోమలు పెగిరి రోగాలపాలవుతారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జీహెచ్ ఎంసీ అధికారులు ఇప్పటికైనా చెత్తను తొలగించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

### ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి




ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. నాడు బీఆర్‌ఎస్, నేడు కాంగ్రేస్ ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి పెద్ద పీట వేస్తు ఆ దిశగా కృషి చేస్తున్నామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. బోరబండ డివిజన్ పరిధిలోని నాట్కో ప్రభుత్వ పాఠశాల, ఉర్దూ ప్రభుత్వ పాఠశాల అలాగే స్వరాజ్‌నగర్‌లోగల ప్రభుత్వ ప్రైమరి పాఠశాలల్లో మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్పేయి ఫౌండేషన్ వారు సమకూర్చిన టాయిలెట్స్ క్లీనింగ్ మిషన్లను కిషన్ రెడ్డి చేతుల మీదుగా గురువారం ఆఆ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మిడియం ప్రవేశపెట్టిన నాటి నుండి పెరుగుతున్న అడ్మీషన్లకు అనుగుణంగా టీచింగ్ గదులను పెంచడంతో పాటు మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన అవసరముందని పేర్కొన్నారు. అధికారులు పలు సమస్యలను తన దృష్టికి తీసుకవచ్చిన వెంటనే కిషన్ రెడ్డి స్పందించి ప్రాబ్లం ఉన్న చోట వెంటనే టాయిలెట్స్ నిర్మాణం చేపట్టాలని సంబంధిత శాఖ అధికారలను ఆదేశించడంతో పాటు సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపి పార్టీ సెంట్రల్ జిల్లా అధ్యక్ష్యులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డి, సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రేం కుమార్,మాజి కార్పొరేటర్ కిలారి మనోహర్, సీనియర్ నాయకురాలు జూటురి కీర్తి రెడ్డి, విద్యా శాఖ డీఈఓ రోహిణి, డిప్యూటీ ఈఓ సామ్యూల్ రాజ్, అధికారులు శ్రావణ్ కుమార్, ప్రాధాన ఉపాధ్యాయులు కే. గీత, విజయ లక్ష్మి, ప్రమీలా రాణి, పార్టీ నేతలు కొత్త వెంకటేష్ , కృష్ణ మోహన్, మన్మధ, చరణ్ రెడ్డి, కాట్‌రాజ్, సుప్రియా గౌడ్, షర్మిలా జాదవ్, సురేష్ గౌడ్, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సృజనాత్మకతకు పదునుపెట్టిన ఫోటోగ్రఫీ వర్క్ షాప్

## ఆర్కిటెక్చరల్ ఫోటోగ్రఫీపై శిక్షణ ఇచ్చిన అవదేని ఫోటోగ్రఫీ వ్యవస్థాపకుడు ఆకాష్ గుడాల



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : ఆర్కిటెక్చరల్ స్థలాలను ఫోటోగ్రాఫ్ చేయడంలో తమ సృజనను పెంపొందించుకోవడంతో పాటు డిజైన్ లో ఇమేజరీ శక్తివంతమైన కథ చెప్పే సాధనంగా ఎలా ఉపయోగపడుతుందో హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ విద్యార్థులు తెలుసుకున్నారు. అవదేని ఫోటోగ్రఫీ వ్యవస్థాపకుడు, విశాఖపట్నంలోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ పూర్వ విద్యార్థి, ఫోటోగ్రాఫర్ ఆకాష్ గుడాల నేతృత్వంలో ఇటీవల ఆర్కిటెక్చరల్ ఫోటోగ్రఫీ వర్క్ షాపును నిర్వహించారు. ఈ కార్యశాల విద్యార్థులకు లెన్స్ ద్వారా ఆర్కిటెక్చర్ ను సంగ్రహించే కళను అన్వేషించడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని అందించింది. ఇందులో పాల్గొన్న విద్యార్థులకు కూర్పు, ఫ్రేమింగ్, లైటింగ్, దృక్పథం యొక్క ముఖ్యమైన భావనలను ఆకాష్ పరిచయం చేశారు. నిర్మించిన స్థలాలను ఆకర్షణీయమైన దృశ్యమాన కథనాలుగా ఎలా అనువదించాలో వారికి మార్గనిర్దేశం చేశారు. డీఎస్ ఎల్ఆర్ శిక్షణ, వ్యక్తిగతీకరించిన మార్గదర్శనంలో విద్యార్థులు ఆర్కిటెక్చరల్ స్థలాలను ఫోటోగ్రాఫ్ చేయడంలో ఆచరణాత్మక అనుభవాన్ని పొందడంతో పాటు ప్రొఫెషనల్ ఎడిటింగ్ టెక్నిక్ లను కూడా నేర్చుకున్నారు. తమ క్లయింట్ల ప్రెజెంటేషన్ల కోసం, విద్యా పోర్ట్ పోలియోల కోసం తమ పనిని స్పష్టంగా, ప్రభావవంతంగా ప్రదర్శించే నైపుణ్యాలను వారికి విశదీకరించి చెప్పారు. సృజనాత్మకతను సాంకేతిక ఖచ్చితత్వంలో మిళితం చేయడం ద్వారా, విద్యార్థుల దృశ్య అక్షరాస్యతను ఈ కార్యశాల మెరుగుపరచడమే కాకుండా, ఆర్కిటెక్చరల్ ఫోటోగ్రఫీని విలువైన డిజైన్ నైపుణ్యం, ఆశాజనకమైన కెరీర్ మార్గంగా దోహదపడింది.

# గణనాథుడి కృపా కటాక్షాలు ప్రజలపై సంపూర్ణంగా ఉండాలి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

గాజులరామారం మేజర్ న్యూస్ : గణనాథుడి కృపా కటాక్షాలు ప్రజలపై సంపూర్ణంగా ఉండాలని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. గురువారం 125 గాజుల రామారం డివిజన్ లోని మిథిలా నగర్ లో మిథిలా సేవా సంఘ్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆ గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విఘ్నాలను తొలగించే దైవం ఆ వినాయకుడి ఆశీస్సులు ప్రజలపై సంతోషంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మిథిలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, మిథిలా సేవా సంఘ్ నాయకులు రవీంద్రనాథ్ ఠాగూర్, చెంగల్ రాయుడు, పోతినేని ప్రవీణ్, చంద్ర మోహన్, విజయ్, శ్రవణ్, వెలగపూడి శ్రీనివాస్, రమేష్, వెంకట్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి,



అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, శ్రీకర్ గుప్తా, సాంబశివ రెడ్డి, చిన్నా చౌదరి, స్వామి, వైఎస్, శివనాయక్, ప్రసాద్, అర్పితా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కొంగర కుర్దు (ఏ) భూ బాధితులకు న్యాయం చేయాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం, కొంగరకుర్దు (ఏ )గ్రామానికి చెందిన దాదాపు 200 ఎకరాల భూమి కబ్జా కి గురైన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు విజ్ఞప్తి చేశారు. బాధిత రైతులు వెంకటేష్ గౌడ్, శేషగిరిరావు, కృష్ణారెడ్డి, జంగయ్య, శ్రీధర్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, బలరాం సాగర్, అనిల్ తదితరులు గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడారు. సర్వేనెంబర్ 2 నుంచి 400 వరకు గల 600 ఎకరాల రైతుల భూములను 2007లో ఏపీ వక్ఫ్ బోర్డ్, వక్ఫ్ ల్యాండ్ గా గుర్తిస్తూ గెజిట్ నెంబర్ 6 విడుదల చేసింది అన్నారు. దీనిపై తాము ఉమ్మడి ఏపీ హైకోర్టులో 2007లో కేసు వేయగా న్యాయస్థానం ఇంటరిమ్ స్టే ఇచ్చిందని చెప్పారు. అయినప్పటికీ అప్పటి ఆర్డీవో స్థానిక ప్రజా ప్రతినిధులకు ఓ ఆర్ సి, ల్యాండ్ కన్వర్షన్ చేయగా తాసిల్దార్ ఆ భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చాడని వెల్లడించారు. ఈ వ్యవహారమంతా అప్పటి కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగినట్లుగా తెలిపారు. ఈ ఘటనపై 2023లో లోకాయుక్తలో సైతం కేసు వేసినట్లుగా చెప్పారు. అయిన తమ భూములు దాదాపు 200 ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయని ఆవేదన చెందారు. రెవిన్యూ యంత్రాంగం కబ్జాదారులకు సహకరిస్తుండడం వల్లనే ఈ తతంగం నడిచినట్లుగా వివరించారు. కనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్పించుకొని తమ భూములపై ఉన్న అక్రమ అనుమతులను రద్దు చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో తమకు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి న్యాయం చేయాలని వారు వేడుకున్నారు

# రైల్వే ట్రాక్‌పై పడుకుని ఆత్మహత్యాయత్నం

## వ్యక్తిని కాపాడిన చందానగర్ పోలీసులు



చందానగర్,మేజర్ న్యూస్ :వ్యక్తిగత కారణంగా రైలు పట్టాలపై ఓ వ్యక్తి ఆత్మహత్యకు యత్నించిన ఘటన చందానగర్ లో చోటుచేసుకుంది. గమనించిన స్థానికులు వెంటనే 100 కు ఫోన్ చేయడంతో డ్యూటీలో ఉన్న బ్లూ కోల్ట్ సిబ్బంది వచ్చి రక్షిం చడంతో ప్రమాదం తప్పింది .నిజాం పేట కు చెందిన సురేష్ (31) కొం తకాలంగా ఆర్థిక ఇబ్బందు లతో బాధపడుతూ మరణమే శరణమని భావించాడు. గురువారం సాయంత్రం చం దానగర్ రైల్వే స్టేషన్‌కు చేరుకుని రైలు పట్టాలపై పడుకుని ఆత్మహత్యకు ప్రయత్నించాడు. గమనించిన స్థానికు లు ఫిర్యాదు చేయడంతో పోలీసులు చేరు కుని అతన్ని కాపాడారు. అనంతరం అతనికి కౌన్సిలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, సమస్యలు ఎదురైన ప్పుడు వెంటనే సహాయం కోసం పోలీసులను లేదా సంబంధిత హెల్ప్‌లైన్‌లను సంప్రది ంచాలని సూచించారు.



# జియాగూడ ఇమాంపురాలో ప్రతిష్టించిన వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మధిర సత్యనారాయణ



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః జియాగూడ ఇమాంపురాలోని కమ్యూనిటీహాల్‌లో నవ భారత సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడికి సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు బి.శివకుమార్ ప్రత్యేకంగా వినాయకుడికి 25కిలోల లడ్డును సమర్పించారని,ప్రతి ఏటా ఆయన కుటుంబ సభ్యులతోవచ్చి,లడ్డును సమర్పిస్తారన్నారు. శివకుమార్‌ను ప్రత్యేకంగా మధిర సత్యనారాయణ శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు జి. వినయ్‌కుమార్,వై.జస్వంత్‌కుమార్,ఎం.మహేష్‌బాబు,డి. సంతోష్‌కుమార్,డి. లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు మెరుగైన

# వైద్య సదుపాయం కల్పిస్తాం

**మొదటి పేజీ తరువాయి :** గ్యాస్ లీక్ ద్వారా సిలిండర్ పేలి పెద్ద మొత్తంలో మంటలతో పాటు పేలుడు దాటికి భవనం గోడలు కూలిపోయాయి. ఒకవైపు అగ్గికి, మరోవైపు భవన శిధిలాలు పడి వ్యక్తులు తీవ్ర గాయాల పాలయ్యారు. మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తరలించడం జరిగినది అని అన్నారు. బాధితులకు మెరుగైన వైద్య సదుపాయం అందిస్తామని, బాధితులు ధైర్యంగా ఉండలని , తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని తెలియచేసారు. ప్రభుత్వం పరంగా తగిన సహాయం అందేలా కృషి చేస్తానని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట సి.ఐ నర్సింహ, ఆస్బె స్టాస్ కాలనీ ప్రెసిడెంట్ నరేష్ , మాజీ ప్రెసిడెంట్ నాగేశ్వర్ రావు, నాయకులు ఎల్లం నాయుడు, మహ్మద్ ఉస్సేన్, రఫిక్ నర్సింలు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఖైరతాబాద్ వినాయకుడికి ప్రత్యేక పూజలు



**మొదటి పేజీ తరువాయి :** 11వేల దరఖాస్తుల్లో ,10,900 గణేష్ మండపాలకు ఆన్‌లైన్‌లో అనుమతులు చేశామని ఆయన చెప్పారు. హైదరాబాద్ నగరంలో మిగిలిన సుమారు 15వేల విగ్రహాలనుకూడా రికార్డుల్లోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నామని,దీనివల్ల బందోబస్తు చర్యలు చేపట్టడం సులభమవుతుందన్నారు. ఈ ఉత్సవాలకోసం హైదరాబాద్ పోలీస్ విభాగాలనుంచి సుమారు19వేల మంది పోలీసులు అందుబాటులో ఉంటారని,బయటి జిల్లాలనుంచి అదనంగా 8,500 మంది పోలీసులు,42 ప్లాటూన్లు,10 సి.ఏ.పి.ఎఫ్., కంపెనీలు,అక్టోపస్ బందాలు వస్తున్నాయని,మొత్తం సుమారు 30వేల మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. నిమజ్జన ఊరేగింపులను సి.సి.టి.వి. కెమెరాలు,డ్రోన్లు, క్యూ.ఆర్.కోడ్ ఆధారిత స్టిక్కర్లతో పర్యవేక్షిస్తున్నామని,ప్రస్తుతం వర్షాలు అధికంగా కురుస్తున్నందున,మండప నిర్వాహకులు కరెంట్ వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఉచిత విద్యుత్ ఇస్తున్నప్పటికి, నిర్వాహకులు స్థానిక విద్యుత్ అధికారులను సంప్రదించి సరైన పద్ధతిలో కనెక్షన తీసుకోవాలన్నారు. వర్షానికి తడిసిన కట్టెలుకూడా విద్యుత్ వాహకాలుగా మారే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని,మండప నిర్వాహకులు ముందు జాగ్రత్త చర్యగా వాలంటీర్లను నియమించుకోవాలని,వారు తప్పని సరిగ్గా బారికేడింగ్‌ను పర్యవేక్షించాలని ఆయన సూచించారు. రాత్రిపూట కనీసం 2 లేక 3 వాలంటీర్లు మండపంవద్ద ఉండాలని,ముఖ్యమైన ప్రాంతాలైన ఎన్టీఆర్ మార్గ్,పీపుల్స్ ప్లాజావద్ద ఉమ్మడి నియంత్రణ కేంద్రాలను ఏర్పాటు చేశామని,చివరి నిమజ్జనంరోజు సెప్టెంబర్,6వ తేదిన బంజారహిల్స్‌లోని టి.జి. ఐసిసిసివద్ద 24 గంటలు పనిచేసేవిధంగా ఉమ్మడి నియంత్రణ కేంద్రం ఉంటుందని,హుస్సేన్‌సాగర్,మీరాలంట్యాంక్,రాజన్నబావి,ఎన్టీఆర్ స్టేడియంవంటి ప్రాంతాల్లో ప్రస్తుతం 9 క్రేన్లను ఏర్పాటు చేశామన్నారు. జి.హెచ్.ఎం.సి.,ఆర్. అండ్ బి.,ఇతర శాఖల సమన్వయంతో చివరిరోజువరకు ఈ సంఖ్యను 40కి పెంచుతామన్నారు. ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ సమితి వారు నిమజ్జనానికి ఒక రోజు ముందునుండే ఏర్పాట్లు చేస్తామని,ఆ రోజు మధ్యాహ్నంవరకు నిమజ్జనం పూర్తియ్యేలా చూస్తామని సమితివారు తగిన హామీ ఇచ్చినట్లు ఆయన చెప్పారు. ఇక్కడి విగ్రహాన్ని తిలకించేందుకు ప్రతి రోజు 60నుంచి 70వేలవరకు మంది భక్తులు సందర్శిస్తుంటారని,ఈ సంవత్సరపు బోనాలు ,ఇతర పండుగలకు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నందున,ఏలాంటి తొక్కి సలాట జరుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రాబోయే పది రోజులు వర్షాలు ఉన్నందున,బందోబస్తు విధుల్లో ఉన్న తమ సిబ్బందికి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. అనంతరం సి.పి. సి.వి. ఆనంద్ ప్రత్యేకంగా ఇతర అధికారులతోకల్సి ఖైరతాబాద్ గణేష్ మండపాలనికి వెళ్ళిదారులను,బారికేడింగ్ వ్యవస్తను పరిశీలించా,ఇ గణేష్ విగ్రహాలు మూడవ రోజునుంచి నిమజ్జనానికి వస్తున్నందున,ట్యాంక్‌బండ్,నెక్లెస్ రోడ్డు,ఇతర నిమజ్జన పాయింట్లను కూడ ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు ప్రత్యేకంగా నగర సి.పి. సి.వి. ఆనంద్‌ను శాలువాకప్పి ఘనంగా సత్కరించి, ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సి.పి. విక్రమ్‌సింగ్ మాన్,నగర ట్రాఫిక్ అడిషనల్ సి.పి. డి. జోయల్ డేవిస్,ఎస్.బి. డి.సి.పి. కె. అపూర్వరావు, సెంట్రల్ జోన్ డి.సి.పి. కె.శిల్పావల్లీతోపాటు ఇతర పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో కొనసాగుతున్న ఫైబర్ కట్స్‌పై కోయ్ ఆగ్రహం

హైదరాబాద్: హైదరాబాద్‌లో టెలికాం ఫైబర్ కేబుళ్లను టిజిఎస్పీడీసీఎల్ సిబ్బంది కోసడం కొనసాగుతున్న నేపథ్యంలో, కోయ్ (సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆగస్టు 22, 2025న తెలంగాణ హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి కూడా ఫైబర్ కట్స్ ఆగకపోవడంపై కోయ్ తీవ్రంగా స్పందించింది. ఈ ఫైబర్ కోతల కారణంగా ఇంటర్నెట్ సేవలు విస్తృతంగా దెబ్బతిన్నాయి. గత కొన్ని రోజుల్లో పరిస్థితి మరింత దిగజారిందని, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కూడా కీలక కనెక్టివిటీ తీవ్రంగా ప్రభావితమవుతోందని కోయ్ పేర్కొంది. ఆగస్టు 25న హైకోర్టు మధ్యంతర ఆదేశాలను పొడిగించి, "ఫైబర్ కేబుళ్లను కత్తిరించవద్దు, తొలగించవద్దు, ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దు" అని స్పష్టంగా చెప్పినా, ఆదేశాలను ఉల్లంఘిస్తూ బంజారాహిల్స్, కూకట్పల్లి, మాధాపూర్, కొండాపూర్, హబ్సిగూడ, చంపాపేట్, మనికొండ, సికింద్రాబాద్, కోంపల్లి ప్రాంతాల్లో కొత్త ఘటనలు చోటుచేసుకున్నాయని కోయ్ వెల్లడించింది. టెలికాం అనేది కేవలం సేవ మాత్రమే కాదు %–% నేటి డిజిటల్ యుగంలో అది ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, కోర్టు ఆదేశాలను అమలు చేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి" అని కోయ్ డిమాండ్ చేసింది.

## జాతీయ రహదారిపై గుంతలు పూడ్చిన ట్రాఫిక్ పోలీసులు




మియాపూర్,మేజర్ న్యూస్ : ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మదీనాగూడ ప్రణామ్ హాస్పిటల్ నుండి ఆల్విన్ కాలనీ చౌరస్తా వరకు జాతీయ రహదారి రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ క్రమంలో మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు గుంతలు పడిన చోట రోడ్డుపై కాంక్రీట్‌తో పూడ్చారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ పోలీసులు తగిన చర్యలు తీసుకుంటున్నారు.



## ఘన పూజలందుకున్న మహంకాళీ యూత్ అసోసియేషన్ గణనాధుడు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురంలోని మహంకాళీ యూత్ అసోసియేషన్ వారి 16వ నవరాత్రోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నవరాత్రులలో భాగంగా మొదటి రోజు పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ కౌన్సిలర్, మహంకాళీ అమ్మ వారి దేవాలయం చైర్మన్ నీళ్ల అంజన్‌కుమార్‌గౌడ్, బిజెపి వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు కాటం క్రాంతిగౌడ్, బిజెపి నాయకులు తడకమళ్ల విజయ్‌కుమార్, సీనియర్ జర్నలిస్ట్ జి.బి గౌడ్, అనిల్, రజిని, మాధవిలు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహంకాళీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు హరిచరణ్‌గౌడ్, మౌనిష్, సాయి, సందీప్, సృజన్, వినయ్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.



వేడుక..!! శిఖర ట్రాంక్విల్ కమ్యునిటీ వినాయక నరాత్రులను నిర్వహిసు_న్నారు. ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి బాల గణేశ ప్రతిమలను అందజేశారు.కల్చరల్ ఈవెంట్స్ భక్తి పాటలతో వేడుకలను నిర్వహిస్తున్నారు. టీవీ శిరీష టీవీ నివేదిత(అడ్వకేట్ ) ఆధ్వర్యంలో గణనాధుని స్వర పల్లవులతో కీర్తించారు.భక్తి గానం సమ్మోహనంగా సాగింది నవ్య గోపీనాథ్ శ్రావణి రామకృష్ణ ప్రతాప్ రెడ్డి స్వాతి మురళీ కృష్ణ..ఈ వేడుకలో పాల్గొన్నారు. : ముషీరాబాద్ మేజర్ న్యూస్

## అన్నపూర్ణ..!!



జీ హెచ్ ఎం సీ అన్నపూర్ణ క్యాంటీన్ 5 భోజనంకు ఎట్టకేలకు పక్కా షెల్టర్ ఏర్పాటు చేశారు. ఏండా వానల్లో లోపల కూర్చు నేలాఏర్పాటు కూడా వుంది.శిధిలమై కను మరుగైన క్యాంటిన్ పక్కా షెల్టర్ రావడం తో ఎస్ వీ కే వద్ద భోజన ప్రియులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు : ముషీరాబాద్ మేజర్ న్యూస్



వినాయక చవితి పర్వదినం సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ కి చెందిన నాయకులు సంజీవ రెడ్డి, నాయి నేనీ చంద్రకాంత్ రావు, పురెందర్ రెడ్డి చంద్రమోహన్ సాగర్, శివ సాగర్, కుమార్ లు పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినాయక చవితి పర్వదినం శుభాకాంక్షలు తెలియచేసారు.



కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫిరోజ్ గూడ వైడబ్ల్యూఏ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపంలో ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ కాండూరి నరేందర్ ఆచార్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా శాలువతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ చెర్మన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు వై. సదానంద్, వై కృష్ణ , పి యాదయ్య, వై మహేష్ , సురేష్, అశోక్, ప్రభాకర్, సుధా, రాజు, శ్రీవినివాస్, రాము లతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



టీం విఘ్నహర్త –టీ. దీపక్ టీం ఆధ్వర్యంలో విఘ్నేశ్వర పూజలు నిర్వహించారు : ముషీరాబాద్ మేజర్ న్యూస్

## గణేష్ నిమజ్జనానికి ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని జోనల్ కమిషనర్ హేమంత్ బోరడే ఆదేశాలు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి జోన్ పరిధిలో గణేశ్ నిమజ్జనానికి సంబంధించి అన్ని ఏర్పాట్లను సమన్వయంతో, ముందస్తు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం ఆయన శేరిలింగంపల్లి జోన్‌లోని పలు ప్రాంతాలను సందర్శించి, పారిశుద్ధ్య పరిస్థితులు, రోడ్ల స్థితిగతులు, చెరువుల పరిస్థితిని పరిశీలించి పలు సూచనలు చేశారు. సెప్టెంబర్ 7 వరకు జరిగే గణేష్ ఉత్సవాలు ఆహ్లాదకరంగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా జరగాలని సంబంధిత విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు.దుర్గం చెరువు, మల్కం చెరువు, గోపి చెరువు, నల్లగండ్ల చెరువు, సాకి చెరువు, గంగారం చెరువులను పరిశీలించిన జోనల్ కమిషనర్, సాకి చెరువు వద్ద బేబీ పాండ్‌ను గణేశ్ నిమజ్జనానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. గంగారం చెరువు పరిసరాల్లో డెంగ్యూ కేసులు గుర్తించిన నేపథ్యంలో ఎంటమాలజీ శాఖ వెంటనే చర్యలు తీసుకోవాలని, నివేదికలు ప్రధాన కార్యాలయం, జోనల్ కార్యాలయాలకు పంపాలని సూచించారు.అదే విధంగా గంగారం చెరువులోని వాటర్ హై సిల్టింగ్ తొలగింపును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, చెరువులో నుంచి తీసిన వ్యర్థాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు.నిమజ్జన రోడ్ల మరమ్మతులు, ర్యాలీ రూట్ల భద్రత రెండూ సమాంతరంగా పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. నిమజ్జనాలు జరిగే చోట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్, లేక్స్, ఇంజనీరింగ్, తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన చందానగర్ సర్కిల్ డీసీ ప్రశాంతి

హాఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : నిమజ్జనానికి జరుగుతున్న అన్ని ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేస్తున్నామని చందానగర్ సర్కిల్ డీసీ ప్రశాంతి తెలిపారు. చందానగర్ సర్కిల్ పరిధిలోని గంగారం చెరువు, కైదమ్మ కుంట లో జరుగుతున్న ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గణపతి నిమజ్జనానికి ఎటువంటి ఆటంకం లేకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకుని పని చేయాలని డీసీ సూచించారు. విగ్రహాల ఊరేగింపు సమయంలో విద్యుత్ తీగలు, కేబుల్ వైర్లకు అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కమిషనర్ వెంట ఆయా శాఖల అధికారులు ఉన్నారు.



**IN THE COURT OF THE HON'BLE Ist ADDL SENIOR CIVIL JUDGE: RANGAREDDY DISTRICT: AT :: L.B NAGAR**
**O.S No.288 OF 2025**

**Between:-**
**1. Smt. Kalva Sandya Rani** W/o Late. Kalva Chandra Mouli, Aged about: 47 years, Occu: Home Maker, R/o H.No. 2-20/1, Jillelaguda village, Meerpet Mandal, Rangareddy district, Telagngana-500 097.
**2. Kalva Sravan Kumar** S/o Late. Kalva Chandra Mouli, Aged about: 31 years, Occu: Pvt Employee, R/o H.No. 2-20/1, Jillelaguda village, Meerpet Mandal, Rangareddy district, Telagngana-500 097.
**3. Katikam Jyoshna** D/o Late. Kalva Chandra Mouli, W/o Aged about: 29 years, Occu: Home Maker, R/o 18-1-337/149, Aruandhi colony, Uppuguda, Charminar, Hyderabad district, Telagngana-500 053.
**4. Kalva Rinitha** D/o Late. Kalva Chandra Mouli Age:27, Occu: House hold, R/o H.No. 1-203, Jillelaguda village, Meerpet Mandal, Rangareddy district, Telagngana-500 097. **.....Plaintiffs**

**AND**

1. The Tahsildar Saroor Nagar Mandal, Rangareddy District.
2. All Concerned **....Defendants**

Please take this notice that the above named Plaintiffs have filed the above suit against you i.e Defendant No.2 for Declaration and to declare the plaintiffs as the legal heirs of Late Late.Kalva Chandra Mouli and to whose plaint schedule property and the same is pending before the above said Hon'ble court and matter is posted to **09-09-2025 at 10:30 A.M** for your appearance and counter without fail otherwise matter would be decided as per law. Hence this notice.

**// By order of the Hon'ble court //**
Sd/- **RAJA RAO ALGUNOORI ADVOCATE,**
Office Address: H.No.2-4-757 near Telangana Grameena Bank, New Nagole, Rangareddy District-500102,
Cell: +91 6304403398

IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE: R.R.DIST COURT AT : NTR NAGAR.
E.P.No. 25 Of 2024
IN
O.S.No. 351 Of 2012

Between:
M/s.Margadaisi Chit Fund Pvt Ltd., Thmulgherry Branch. ... Decree Holder.
And
Mr.G.Chandra Sekhar & Others., ... Judgment Debtors.

To
Mr... K.Ravi, S/o. K.Isthari, R/o. H.No.11-3-215/1, Flat No.301, Raj Bharati Apartments, Road No.7, Sri Venkateshwara Colony, Saroornagar, R.R.Dist. J.D.No.03

Please take notice that the above E.P is filed against you for recovery of Rs. 5,32,217/- (Rupees Five Lakh Thirty Two Thousand Two Hundred Seventeen Only) and the same is posted to 03.10.2025 at 10.30 A.M, for your appearance in the court. If you fail to attend the court on that day the matter will be heard and decided exparty.

// BY ORDER OF THE COURT //
Place : NTR NAGAR

Sri. T.KAMALAKAR,
ADVOCATE FOR DECREE HOLDER
Plot Nos. 107 & 203, V2 TNR Shankuntala Apartment,
L.B.Nagar Hyderabad.

## వినాయక విగ్రహాల నిమజ్జనానికి తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలి

**కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక విగ్రహాల నిమజ్జనానికి తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలని తీసుకోవాలని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి సూచించారు. గురువారం ఆమె, అధికారు లతో కలిసి వినాయక్ నగర్ డివిజన్ పరిధి లోని బండచెరువును సందర్శించారు. ప్రధా నంగా విగ్రహాలు నిమజ్జనం చేసే నీటికొలను (బేబిపాండ్) ను ఆమె పరిశీలించారు. ఈ చెరువు వద్ద విగ్రహాలు నిమజ్జనం కోసం అవసరమైన నీటి వసతి, విద్యుత్ సదుపా యాలను అడిగి తెలుసుకున్నారు. పరిసరా లను మరింత పరిశు భ్రంగా ఉంచాలని ఆమె అధికారులకు సూచించారు. విగ్రహాలు నిమ జ్జనం కోసం చెరువు వద్దకు వచ్చే భక్తులను అదుపు చేయ దానికి బారికేడింగ్ పాయిం ట్లు, పార్కింగ్ వివరాలను అడిగి తెలుసుకు న్నారు. వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు ఏర్ప డకుండా తగు జాగ్ర త్తలు తీసుకోవాలని, ఎలాంటి అప్రశుతులకు తావివ్వద్దని కార్పొరే టర్ రాజ్యలక్ష్మి కోరారు. ఈ కార్యక్రమంలో జీహె చ్ఎంసీ ఏఈ నవీన్ కుమార్, సూపర్ వైజర్ వెంకటేష్, బీజేపీ వినాయక్ నగర్ డివి జన్ అధ్యక్షుడు ఓం ప్రకాష్, నాయకులు నరేష్, భాస్కర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని కృప ఉంటే మన ప్రయత్నాలన్నీ విజయవంతం

హైదరాబాద్ మేజర్ న్యూస్ : "విఘ్నేశ్వరుని కృప ఉంటే మనం అనుకున్న ప్రతి ప్రయత్నం సఫలమవుతుంది" అని శ్రీ వినాయక అసోసియేషన్ సభ్యులు అన్నారు. హిరానగర్ గుడ్డి మల్కాపూర్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజల కష్టసుఖాలు తొలగి, ప్రతి ఇంటా ఆనందం నెలకొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు హీరా నగర్, గుడ్డి మల్కాపూర్ బండా రవీందర్ యాదవ్, మంగలి శ్రీశైలం, ముని సూర్యనారాయణ, బి. ఆదినారాయణ, ఎం. నారాయణ, జి మనీ, ఆర్ రాజు, బి. శివ, సంగమేశ్వర్, కె. రమణ, కైలాష్, బి.వినయ్ పలగుణ. ధర్మారావు, ఎం. గోపాల్, నర్సింగ్ రావు, శ్రీనివాసరావు, పి. కురుమయ్య, పి. శివ, బి. రాము, బి. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## మా పిల్లలకు రెసిడెన్షియల్ స్కూల్స్‌లో ప్రవేశం ఇప్పించండి

### సామాజిక కార్యకర్త చేపూరి శంకర్‌కు వినతి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకుటుంబ పెద్ద లేక ఆర్థిక ఇబ్బందుల్లో తమ పిల్లలకు రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రవేశం ఇప్పించి తమ కుమారుల విద్యాభ్యాసానికి కృషి చేయాలని సాహెబ్‌నగర్‌కు చెందిన దాసరి రాజేశ్వరి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మదర్ తెరిసా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు, సామాజిక కార్యకర్త చేపూరి శంకర్‌ను కలిసి ఆమె వినతి పత్రం అందజేశారు. నా భర్త రమేష్ అనారోగ్యంతో మరణించారని, నాకు ఉన్న ఇద్దరు కుమారులను ఆరోతరగతి వరకు చదివించాను కానీ ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందుల మూలంగా చదివించలేక పోతున్నానని దయ ఉంచి తమ కుమారులకు రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యాబ్యాసం కోసం ప్రవేశం ఇప్పించాలని రాజేశ్వరి కోరారు. స్పందించిన చేపూరి శంకర్ అధికారులతో మాట్లాడి పిల్లలకు ప్రవేశం కల్పించే విధంగా చూస్తానని ధైర్యం చెప్పారు.

### లక్ష్మీనగర్ కాలనీలో....

## గణనాధుడికి ప్రత్యేక పూజలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వీర్ సావర్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లక్ష్మీనగర్ కాలనీ ఫేస్2 , సాయినాథపురంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని ఆ కాలనీ ఫౌండర్ మెంబర్, మాజీ అధ్యక్షులు, టీడీపీ మల్కాజి గిరి అసెంబ్లీ కోఆర్డినేటర్ వగ్గు చంద్రశేఖర్ రావు, కాలనీ మాజీ అధ్యక్షులు వగ్గు మురళీకృష్ణ దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తొలి రోజు విఘ్నేశ్వరునికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న

**కార్పొరేటర్ ఊరపల్లి శ్రవణ్**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అన్ని దానా లలో కెల్లా అన్నదానం మిన్న అని మల్కాజి గిరి డివిజన్ కార్పొరేటర్ ఊరపల్లి శ్రవణ్ అన్నారు. గురువారం ఆయన, మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఆనంద్ బాగ్ కృపా ఆనం ద అపార్ట్మెంట్స్ వద్ద మల్లికార్జున్ ఆధ్వర్యం లో గణపతి నవరాత్రులు సందర్భంగా భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ, గణపతి నవరాత్రుల సందర్భంగా ప్రతి రోజు ఇక్కడ అన్నదానం నిర్వహించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జు న్, ఉమేష్ సింగ్, నర్దింగ్, వెంకట్ రెడ్డి, వివేక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య భక్తులపై అమృతం కురిపించిన డా.కేవీ రమణచారి !

## 'హరే శ్రీనివాసా!' పుస్తకంలో టీటీడీ ఈవోగా తన అనుభవాలను స్ఫూర్తివంతంగా అక్షరీకరించిన డా.కేవీ!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః'హరే శ్రీనివాసా!' అంటూ ఐఏఎస్ అధికారి డా.కేవీ రమణాచారి తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న రెండేళ్ళు ఎన్నో సంకల్పాలను చేసి వాటిని ప్రభుత్వంతో ఒప్పించి సాధించినతీరు చారిత్రాత్మకంగా నిలుస్తుంది.తిరుమల శ్రీనివాసుడి దివ్యత్వాన్ని ప్రతి భక్తుని ముంగిట్లోకి తీసుకెళ్లడం లో డా.కేవీ రమణాచారి విజయం సాధించారు. 2007 ఏప్రిల్22 -2009 జూన్19ం వరకు డా.కేవీ రమణాచారి టీటీడీ ఈవో గా బాధ్యతలు నిర్వహించారు. అప్పటి సీఎం వైయస్ రాజశేఖర్‌రెడ్డి!ఈ పదవీ కాలంలో డా.కేవీ సంకల్పించిన అభివృద్ధి కార్యక్రమాలు, అవి అమలయ్యే క్రమంలో పడిన ఇబ్బందులు, ఉత్కంఠత, ప్రణాళిక విజయం అయ్యాక పడిన విజయోత్సవం..వీటిని డా.కేవీ రమణబూచారి" హరే శ్రీనివాసా!'పేరుతో 22అంశాలుగా 192పేజీల పుస్తకాన్ని వెలువరించారు. తన అనుభవాలను, పడిన మానసిక సంఘర్షణను డా.కేవీ అక్షరీకరించిన తీరు ఆద్యంతం ఆర్ద్రంగా సాగింది. పలు సార్లు కళ్ళు చెమ్మగిల్లేలా మనసు మూగబోయిన సందర్భాలు మనమూ అనుభూతి చెందుతాం. సాధించిన విజయాలను చూసి స్ఫూర్తిపొందుతాం. ప్రజల వద్దకు దైవాన్ని చేర్చేందుకు రచించిన ప్రణాళికలు, సామాన్యులకు శ్రీవెంకటేశ్వరుని దర్శించుకునే క్రమంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేయికళ్ళతో పరిశీలించి అంతర్మథనంతో గొప్ప ప్రణాళికలను డా.కేవీ రచించిన తీరు మనకు విస్మయాన్ని కల్గిస్తాయి. డా.కేవీ ఓ తెరచిన పుస్తకం . అందుకే ఆయన సామాన్యభక్తునికోసం పడిన తపనను నిర్భయంగా అక్షరీకరించిన తీరు ఓ గొప్ప సాహసం!! ప్రతి సందర్భంలో టీటీడీ బోర్డు సభ్యులతో చర్చించడం, ఛైర్మెన్‌తోనూ,సీఎంతోనూ చర్చించడం, పాలనావ్యవస్థను సమన్వయం చేయడం కంటికి కునుకులేకుండా డా.కేవీ కష్టపడిన తీరు విస్మయాన్ని కల్గిస్తుంది. చతుర్యుగ బంధ భక్తి చైతన్య యాత్ర ద్వారా శ్రీవెంకటేశ్వరునిని సామాన్యుడు దర్శించేలా ఉమ్మడి ఏపీలో పల్లెల్ని కలుపుతూ మూడు రథాల యాత్రను విజయవంతంగా నిర్వహించారు.డయల్ యువర్ ఈవో-కార్యక్రమంలో ఎదురైన ఓ ప్రశ్నను సీరియస్‌గా తీసుకుని సమాధానంగా చేసిన ఎన్నో అభివృద్ధి పథకాలను డా.కేవీ ఈ పుస్తకంలో వివరించారు.యాంత్రికంగా పనిచేసే తీరుకు భిన్నంగా ప్రాణానికి ప్రాణంగా భావించి మనసుపెట్టి బాధ్యతలను మోయడం డా.కేవీ పనితీరు మన మనసుపై గొప్ప ముద్రను వేస్తుంది.క్యూకాంప్లెక్సును ఆధునీకరించడానికి డా.కేవీ తీసుకున్న ప్రణాళికలు అమలైన తీరు ఉత్కంఠత రేపుతుంది. కళ్యాణమస్తును విస్తరించి కళ్యాణాన్ని అర్థవంత వేడుకగా డా.కేవీ కొత్త జంటలకు పెళ్ళి చేసిన తీరు ప్రశంసనీయం."తిరుమలగా పరిగణించబడే ఏడు కొండల్లో రెండు కొండలే వెంకన్నవి, అంటే టీటీడివి మిగతా ఐదు కొండలూ ఆ పరిధిలోకి రావు తిరుమల ఒక పంచాయితీ కాబట్టి చట్ట ప్రకారం అక్కడ పంచాయితీ ఎన్నికలు మిగతా పంచాయితీల్లోలాగానే జరుగుతూ ఉండాలి"-అనే నాటి పంచాయితీ రాజ్ శాఖ కార్యదర్శి జారీ చేసిన ఉత్తర్వులు నాడు తెలుగుప్రజల్ని కలచి వేసింది. ఆ వివాదంపై డా.కేవీరమణాచారి ప్రభుత్వంతో చర్చించి సామరస్యంగా వ్యూహాత్మకంగా వ్యవహరించి టీటీడీకే ఏడుకొండలనే సాంస్కృతిక వారసత్వ



సంపదను సొంతం చేయడం డా.కేవీ జీవితంలో మరువలేని చారిత్రక విజయం!తెలుగు ప్రజలు భక్తులు మురిసిన సందర్భం.మరో విజయం తెలుగు వారికి భక్తి ఛానల్ ఎస్వీబీసీని అందించడం!!ధర్మాచార్యుల సదస్సును నిర్వహించారు. 2008జూన్4న ఈ ధార్మిక సభకు ముహూర్తం కుదిరి సజావుగా సాగింది.పుస్తక ప్రసాదం ప్రాజెక్టు, పదకవితాపితామహుడు అన్నమయ్య 600వ జయంతి వేడుకలు, టీటీడీ 75యేళ్ళ పండుగ అమృతోత్సవములు వేడుక,..అన్నీ విజయాలే!దివ్యభారతి, బంగారు తిరుమల ప్రణాళికలు మాత్రం ఆగిపోవడం డా.కేవీని బాధించాయి. వెంకటాద్రి దిగి వెంకటాద్రి ఎక్కి-తిరుమల తిరుపతి దేవస్థానంలో స్వామి సేవకునిగా రెండేళ్ళు పూర్తిచేసుకుని నిష్క్రమించే తీరును ఎంతో ఆర్ద్రంఠ వివరించారు డా.కేవీ. ఇలా తన టీటీడీ ఈవోగా తన ఉద్యోగ ప్రస్థానాన్ని ఓ పుస్తక ప్రసాదంగా మన ముందు ఉంచారు డా.కేవీ రమణాచారి. ఈ పుస్తక పఠనం వల్ల మరోసారి మనకు శ్రీనివాసుని పై భక్తి పెరుగుతుంది. ఎస్వీబీసీ ఛానల్ వీక్షించడం అలవాటు అవుతుంది.టీటీడీ వెళ్ళి ఈ శ్రీనివాపేరి దర్శించాలనే సంకల్పం వస్తుంది. డా.కేవీ కన్నిస్తే సముద్రమంత హృదయం ఉన్న ఈ మహాభక్తునికి వేలవేల నమస్కారాలు చెప్పుకోవాలని అన్నిస్తుంది!!

# ఘన పూజలందుకున్న ప్రశాంత్‌నగర్ గణేష్ ఉత్సవ కమిటీ గణనాధుడు



- ప్రతి రోజు స్వామి వారికి ప్రత్యేక పూజలు
- సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు
- భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు
- ఉత్సవ కమిటీ అధ్యక్షులు నేలపాటి రామారావు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ప్రశాంత్‌నగర్ గణేష్ ఉత్సవ కమిటి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఘణ నాధుడు ఘన పూజలందుకున్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే అ సంవత్సరం కూడా కాలనీలో గల యూత్ అసోసియేషన్ గ్రౌండ్‌లో వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటి అధ్యక్షుడు నేలపాటి రామారావు తెలిపారు. ఉత్సవాలలో భాగంగా ప్రతి రోజు సాయంత్రం ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉత్సవాలలో భాగంగా సెప్టెంబర్ 4వ తేదీ సాయంత్రం స్వామి వారి లడ్డూ వేలం కార్యక్రమం ఉంటుందని తదనంతరం బహుమతుల ప్రధానోత్సవ ం జరుగుతుందని తెలిపారు. సెప్టెంబర్ 5వ తేదీ సంయత్రం 4 గంటలకు స్వామి వారి నిమజ్జనం కార్యక్రమం ఉంటుందన్నారు. నవరాత్రోత్సవాలలో భాగంగా మొదటి రోజు స్వామి వారి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటి అధ్యక్షులు నేలపాటి రామారావు, కార్యదర్శి లగ్గోని శ్రీధర్‌గౌడ్, కోశాధికారులు వై. అశోక్‌కుమార్‌గౌడ్, కె. రవికాంత్, సభ్యులు యువిఎస్ బాబు, కె. శ్రీనివాస్‌రావు, ఎ. దామోదర్‌రెడ్డి, జిఎస్ఆర్‌మూర్తి, కె. కిరణ్‌గౌడ్, సిహెచ్. జానకిరామ్, జి. మాధవరావు, ఎల్. ప్రశాంత్, కె. రామగుప్త, ఎస్. జయసింహ గౌడ్, ఎస్. హర్షిత్, గౌరవ సభ్యులు బాలాజీనాద్, డి. కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ విజయ వినాయక స్వామికి పూజలు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :విఘ్నాలను తొలగించే ఆది దేవుడు వినాయక చవితి పర్వదినమును పురస్కరించుకొని శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థాన ప్రాంగణములో వేంచేసి యున్న శ్రీ విజయ వినాయక స్వామి మూలవిరాట్టుకు ఉ.5.30 ని.లకు ప్రత్యేక అభిషేకము నిర్వహించారు. అనతరము శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత మండపములో సుందరంగా అలంకరించబడిన మంటపములో ఉ.9.00 గం.లకు పర్యావరణ అనుకూల మట్టి విగ్రహ ప్రతిష్ఠ, మంటపారాధన, పుణ్యాహవచనము, సామూహిక గణపతి హొమము, తీర్థ ప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది. పూజా కార్యక్రమములలో ఆలయ కార్యనిర్వహణాధికారి యన్. లావణ్యతో పాటుగా ఆలయ చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి, ధర్మకర్తలు దిండు ప్రవీణ్ గౌడ్, కొంౘ్ర సంతోష్ కుమార్, సింగంశెట్టి శ్రీనివాస్, ఎనుముల రవీందర్ రెడ్డి, తోకటి కిరణ్ కుమార్, జనుంపల్లి విష్ణు వర్ధన్ రెడ్డి, కుకునూరి గోపాల్ రెడ్డి , ఎక్స్ అఫీషియో మెంబర్ అర్చక ఎస్. అంబా ప్రసాద్ వినాయక మంటప నిర్మాణ దాత కొప్పునూరు శివకుమార్, మీనా దంపతులు, విగ్రహ దాత శ్రీనివస్, రేవతి దంపతులు, అలయ అర్చ్క, సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మట్టి గణపతులను పూజిద్దాం – పర్యావరణాన్ని రక్షిద్దాం

- గద్దె విజయ్‌నేత సేవా కార్యక్రమాలు హర్షణీయం
- మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోవర్దన్, రేటినేని వెంకటేశ్వర్‌రావు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవినాయక చవితిని పురస్కరించుకొని మట్టి గణపతిని పూజిద్దాం – పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం అనే నినాదంతో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ టిడిపి అధ్యక్షులు గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో సచివాలయనగర్ 8 వి రోడ్‌లో మట్టి వినాయకులను పంపిణీ చేశారు. పంపిణీ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్, రేటినేని వెంకటేశ్వర్‌రావులు హాజరై మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. సమాజ హితం కోరుతు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గద్దె విజయ్‌నేత పర్యావరణ పరిరక్షణ కోసం గత ఆరు సంవత్సరాలుగా మట్టి గణపతులను పంపిణీ చేయడం హర్షణీయమన్నారు పర్యావరణ పరిరక్షణ, మంచి సమాజ నిర్మాణం కోసం యువత ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. విజయ్‌నేత లాంటి సేవకులు మరింత మంది ముందుకు రావాలని ఈ సందర్భంగా వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్, వెంకటేష్, రాహుల్, కిరణ్, రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఫిలిం ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ అమ్మిరాజుకు మట్టి వినాయకుడిని అందజేసిన బీజేపీ నాయకులు



జూబ్లీహిల్స్ / మెజర్ న్యూస్ : యూసుఫ్‌గూడ బీజేపీ నాయకులు డి.లక్ష్మణ్‌రెడ్డి, ఫిలిం ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ అమ్మిరాజుకు మట్టి వినాయకుడిని అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రమోహన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీహెచ్ పీఎస్18వ ఆవిర్భావ దినోత్సవం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వికలాంగుల హక్కుల పోరాట సమితి( వీహెచ్ పీఎస్) 18వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం మల్కాజిగిరి చౌరస్తాలో ఘనంగా నిర్వహిం చారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాం గుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎన్.వినయ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరిం చి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2007 లో మందక్రిష్ణ మాదిగ వికలాంగుల హక్కుల పోరాట సమితిని స్థాపించారని తెలిపారు. వికలాంగుల సమస్యలపై ఆయన అనేక పోరాటాలు చేయడంతో ఈ రోజు వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, చేనేత కార్మికులకు పెన్షన్స్ రూ. 200ల నుండి 2000ల వరకు వికలాం గుల పెన్షన్స్ రూ. 200ల నుండి రూ. 4000 వరకు ఇస్తున్నారని చెప్పారు. ఆంటే ఆనాటి మందక్రిష్ణ మాదిగ పోరాట ఫలితమే నేడు వికలాంగులకు తెలంగాణ రాష్ట్రంలో పెన్షన్లు అందుతున్నాయని తెలిపారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెన్షన్స్ పెంచి ఇస్తామని హామీ ఇచ్చి 20 నెలలు గడు స్తున్నా పెన్షన్స్ ఇవ్వడం లేదని విమర్శించా రు. అదే విధంగా గత 6, 7 సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న పెన్షన్స్, వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో సదస్సులు నిర్వహించడం జరుగుతుందని

సెప్టెంబర్ 9న పెరేడ్ గ్రౌండ్లో మహాగర్జన నిర్వ హిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెన్షన్స్ ఇవ్వక పోతే మరో ఉద్యమం తప్పదని వినయ్ హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంచార్జ్ తిప్పరపు లక్ష్మణ్ మాదిగ మాట్లా డుతూ, ఎక్కడ సమస్య ఉంటే అక్కడ వి హెచ్ పిఎస్ ఉంటుందన్నారు. పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోవచ్చని ఆయ న తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ ఫోరమ్ నాయకులు మనోహ ర్, వీహెచ్ పీ ఎస్ నాయకులు షైక్ షబానా, ఎన్.శాంతాబాయి, బండారిలక్ష్మి, వై.రాము, ఎల్.సోను, పి.రజిత, వెంకటేష్, ఆర్.జ్యోతి, కౌసర్ బేగం, అన్నపూర్ణమ్మ, కీర్తి, ముత్తమ్మ, పోచమ్మ, ప్రకాష్, సరస్వతి, భారతమ్మ, లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలి

## తెలంగాణ కార్మిక సంఘం డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : యుద్ధ ప్రాతిపదికన స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని, 42 శాతం రిజర్వేషన్లు ఎన్నికల హామీ మేరకు బీసీలకు కల్పించాలని తెలంగాణ కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి రామన్న అన్నారు. ఈ మేరకు గురువారం హైదర్గూడా ఎన్ ఎస్ ఎస్ లో జరిగిన మీడియా సమావేశంలో కలకోటి రామన్న తో కలిసి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాయింట్ సెక్రెటరీ, కార్యక్రమం ముఖ్య అతిథి ఏఎస్ శీను సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. యుద్ధ ప్రాతిపదికన స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని కోరారు. చట్టసభల ఎన్నికలను ఐదేళ్లకొకసారి జరుపుతున్న ఎలక్షన్ కమిషన్, రెండు ఏండ్లులైన స్థానిక సంస్థల ఎలక్షన్లు జరుపకపోవడం దురదృష్టక రమ న్నారు. గ్రామ స్వరాజ్యం రావాలంటే ప్రజలతో ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధుల ద్వారానే సాధ్యమవుతుందన్నారు. పల్లెల్లో వ్యవసాయం, కార్మిక వ్యవస్థలు చిన్న భిన్నం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి బందెల యాదగిరి, మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు దుర్గాభవాని, చీఫ్ అడ్వైజర్ లచ్చయ్య, ఉపాధ్యక్షుడు అల్వాల వెంకన్న, కార్యదర్శి ఏసు పాదం, ప్రధాన కార్యదర్శి బండి మల్లేష్, జిహెచ్ఎంసి కార్యదర్శి నర్సింగరావు, బండి కిషోర్ ,ఎడవల్లి సన్నీ, దొంతి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని సుమిత్ర నగర్ కనకదుర్గమ్మ గుడి, గాంధీ హైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, వడ్డేపల్లి ఎంక్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్, చైతన్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, శ్రీరామ యూత్ అసోసియేషన్ సుమిత్ర నగర్, కూకట్ పల్లి రామాలయం గుడి దగ్గర వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు వినాయక మండపాల దగ్గర జరిగిన పూజా కార్యక్రమంలో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు.




యూసఫ్ గూడా డివిజన్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ గా వెంకటగిరి కి చెందిన రాహుల్ పటేల్ కు నియామక పత్రం అంధిచిన భాగ్యనగర ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి, రావినూతల శశిధర్, కార్యదర్శి అలె భాస్కర్, సంజయ్, జూబ్లీహిల్స్ నియోజక వర్గ కన్వీనర్ తంగేళ్లపల్లి లక్ష్మణ్, నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ గణేష్ ప్రసాద్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ / మెజర్ న్యూస్



ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లోని శ్రీనగర్ కాలనీ వాసులు ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొ రేటర్ ఏకే మురుగేష్, బీఆర్ఎస్ నాయ కులు మండలి చిన్నాయాదవ్ నవీన్ యాదవ్, కాలనీ మవాసులు పాల్గొన్నారు. –మల్కాజిగిరి, మేజర్ న్యూస్

# బంజారాల రిజర్వేషన్ల స్వర్ణోత్సవ ప్రచార రథయాత్ర



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బంజారాలకు రిజర్వేషన్ లు కల్పించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా స్వర్ణోత్సవ ప్రచార రథయాత్రను నిర్వహిస్తున్నట్లు బంజారా భారత్ నేతలు వెల్లడించారు. తమ రిజర్వేషన్ల ప్రదాత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ రుణం తీర్చుకుంటామని వారు అన్నారు. ఈ మేరకు గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ దేశోద్ధారక భవనంలో మాజీ ఎంపీ ధరావత్ రవీంద్రనాయక్, బంజారా భారత్ కన్వీనర్ జగన్నాథ్, డాక్టర్ రాజేష్ నాయక్ లు మాట్లాడారు. తెలంగాణలో 1976లో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 108/1976 పార్లమెంట్ అమెండ్మెంట్ యాక్ట్ ద్వారా బంజారా లంబాడీలు, ఎరుకల తెగలు ఎస్టీలుగా గుర్తించబడ్డారని అన్నారు. ఇందిరమ్మ కారణంగానే గత 50 ఏండ్లుగా రిజర్వేషన్ ఫలాలను అనుభవిస్తూ, అభివృద్ధి బాటలో నడుస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచి మరింతగా తమ ప్రగతికి దోహదపడ్డాడని కీర్తించారు. ఇందిరాగాంధీ రుణం తీర్చుకునేందుకు హైదరాబాద్ నెక్లెస్ రోడ్డు లోని ఆమె విగ్రహానికి వందలాదిమంది సాంప్రదాయ బంజారా లు పుష్ప మాలాంకరణ చేసి ధన్యవాదాలు తెలుపుతామని అన్నారు. ఈ కార్యక్రమం వచ్చే నెల 13, 14 తేదీలలో జరుగుతుందని వెల్లడించారు. ముందుగా స్వర్ణోత్సవ ప్రచార రథ యాత్రను ఈనెల 31న పాలమూరు నుంచి ప్రారంభించి తెలంగాణలోని అన్ని జిల్లాలలో పర్యటిస్తూ, 6న హైదరాబాదు లో ముగిస్తామని అన్నారు. రిజర్వేషన్ల 50 సంవత్సరాల స్వర్ణోత్సవ ప్రచార రథయాత్రలో బంజారా లు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్వర్ణోత్సవ ప్రచార రథయాత్ర పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎస్పీ నాయక్ , బోనా నాయక్, రాఘవ నాయక్, సూర్య నాయక్, స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి: కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ప్రశాంత వాతా వరణంలో ఉత్సవాలను ఘనంగా జరుపు కోవాలని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీతశేఖర్ యాదవ్ సూచించారు. మౌలాలి డివిజన్ పరిధిలోని ఈస్ట్ సుధానగ ర్ రోడ్ నెంబర్-4 లో స్థానికులు ఏర్పాటు చేసిన గణనాథుడి మండపాన్ని ఆమె దర్శిం చుకుని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నా రు. ప్రత్యేక పూజా కార్యక్రమానికి హజరైన కార్పొ రేటర్ సునీత శేఖర్ యాదవ్ ను , ఉత్సవ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించి కృత జ్ఞతలు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆమె భక్తులకు, మౌలాలి డివిజన్ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఉడుత నవీన్, దాసం జి.కిరణ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## హెూమ్ క్రెడిట్ ఇండియా ప్రాపర్టీపై రుణాల విభాగంలోకి ప్రవేశం నీరజ్ జైన్ నియామకం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రముఖ వినియోగదారుల ఆర్థిక సంస్థ హెూమ్ క్రెడిట్ ఇండియా తన వ్యాపారాన్ని విస్తరిస్తూ, ప్రాపర్టీపై రుణం (ల్యాప్) విభాగంలోకి ప్రవేశించనున్నట్లు ప్రకటించింది. ఈ కొత్త విభాగానికి నేతృత్వం వహించేందుకు కంపెనీ నీరజ్ జైన్‌ను విభాగాధిపతిగా నియమించింది. సంస్థ ఉత్పత్తుల విస్తరణతో పాటు భారతీయ ఆర్థిక సేవల రంగంలో మరింత బలమైన స్థానం ఏర్పరచుకోవడమే ఈ నిర్ణయానికి ప్రధాన ఉద్దేశ్యం. నీరజ్ జైన్ ఆర్థిక సేవల రంగంలో 22 ఏళ్లకు పైగా అనుభవాన్ని కలిగి ఉన్నారు. సెక్యూర్డ్ లెండింగ్, ఆపరేషన్స్, కస్టమర్ అనుభవం వంటి కీలక విభాగాల్లో పలు ప్రతిష్టాత్మక సంస్థల్లో పనిచేశారు. హెూమ్ క్రెడిట్ ఇండియా సీఈవో వివేక్ సింగ్ మాట్లాడుతూ "ప్రాపర్టీపై రుణాల విభాగం ప్రారంభించడం మా వృద్ధి వ్యూహంలో సహజమైన ముందడుగు. దీని ద్వారా మరింత విస్తృతంగా కస్టమర్ అవసరాలను తీర్చగలము. ఈ కొత్త విభాగానికి నీరజ్ నేతృత్వం వహించడం మా అదృష్టం. ఆయన అనుభవం వ్యాపార విస్తరణకు అమూల్యమైనది అవుతుంది" అని పేర్కొన్నారు. నీరజ్ జైన్ తన అభిప్రాయం వెల్లడిస్తూ "హెూమ్ క్రెడిట్ ఇండియా ప్రాపర్టీపై రుణాల విభాగంలోకి ప్రవేశించడాన్ని ముందుకు నడిపే అవకాశం లభించడం గౌరవంగా భావిస్తున్నాను. కస్టమర్-కేంద్రీకృత విధానం, బలమైన నెట్‌వర్క్ కలిగిన ఈ సంస్థలో పని చేయడం నాకు సంతోషంగా ఉంది. విశ్వసనీయమైన, పారదర్శకమైన, సురక్షితమైన ల్యాప్ సేవలను అందించేందుకు కట్టుబడి ఉన్నాము" అని అన్నారు. నీరజ్ ఢిల్లీకి చెందినవారు. ఆయన పుణేలోని బి ఐ ఎం ఎం నుండి మేనేజ్మెంట్‌లో పీజీ డిప్లొమా పూర్తి చేశారు. ఆయన నాయకత్వంలో హెూమ్ క్రెడిట్ ఇండియా సులభంగా పొందగలిగే, సాంకేతికత ఆధారిత ల్యాప్ పరిష్కారాలను అందించేందుకు సిద్ధమవుతోంది. హెూమ్ క్రెడిట్ ఇండియా కస్టమర్లను ఆర్థికంగా శక్తివంతం చేయడమే తన ప్రధాన లక్ష్యంగా కొనసాగిస్తోంది. ప్రాపర్టీపై రుణం విభాగంలో ప్రవేశించడం ద్వారా వ్యక్తులు, చిన్న వ్యాపార యజమానులు తమ ఆస్తుల విలువను వినియోగించుకుని వ్యాపార విస్తరణ నుండి వ్యక్తిగత అవసరాల వరకు వివిధ ఆర్థిక లక్ష్యాలను సాధించుకునే అవకాశం పొందనున్నారు.

## సర్వ విఘ్నాలను తొలగించే స్వామి గణపతి : కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్



కొంపల్లి మేజర్ న్యూస్ : ఆదిదంపతుల తనయుడైన వినాయకుణ్ని సర్వ విఘ్నాలను తొలగించే స్వామిగా ప్రతి కార్యారంభంలోనూ పూజించుకోవడం సంప్రదాయమని కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ నివాసంలో గురువారం ఘనంగా గణపతి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ వారి సతీమణి ముద్దం భాగ్యలక్ష్మి, కుటుంబ సభ్యులతో కలిసి గణేశునికి ఘనంగా పూజలు నిర్వహించారు.

# ఆకట్టుకున్న ప్రవచనాలు

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 28 : అల్కాపురి సాయి మందిరం ఆధ్వర్యంలో భాగవత సప్తాహంలో భాగంగా ప్రవచనకర్త బ్రహ్మశ్రీ యనమండ్ర భువనమోహన్ శర్మ ప్రవచనాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పోత్తూరు గోపాలకృష్ణమూర్తి, కేఎల్ ఎం శర్మ, వీరేంద్ర, ప్రముఖ రంగస్థల నటుడు మల్లాది వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వారం రోజులపాటు ప్రవచనాలు నిర్వహించి భక్తులకు సనాతన ధర్మం గురించి వివరించడం జరిగిందన్నారు. అనంతరం యనమండ్ర భువనమోహన్ శర్మ దంపతులను ఘనంగా సన్మానించారు.



## పిట్టల సత్తయ్య మృతి బాధాకరం

### -కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : వినాయక్ నగర్ కు చెందిన పిట్టల సత్తయ్య మృతి బాధాకరమని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. గురువారం జీ ఎస్ ఆర్ గార్డెన్స్ లో నిర్వ హించిన పిట్టల సత్తయ్య దశదినకర్మ కార్య క్రమానికి కార్పొరేటర్ హజరైనారు. మృతుని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతు ని కుమారులు పిట్టల జగన్ లక్ష్మీ,పిట్టల శ్రీనివాస్ రేణుక, పిట్టల ప్రభాకర్ అనిత,పిట్టల భాస్కర్ మాధవి,పిట్టల అశోక్ నవనీత, పిట్టల నాగరాజు పల్లవిలతో పాటు వారి కుటుంబ సభ్యులను కార్పొరేటర్ పరామర్శిం చి, తన ప్రగాఢ సంతాపం, సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో ఆమెతో పాటు, బీజేపీ వినాయక్ నగర్ డివి జన్ అధ్యక్షుడు ఓం ప్రకాశ్, నాయకులు భాస్కర్ తదితరులు ఉన్నారు

### ఘనంగా గణపతి ప్రతిష్టాపన

## పెద్ద ఎత్తున పాల్గొన్న కాలనీ వాసులు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వినాయక చవితి పండుగ సందర్భంగా రాజీవ్‌నగర్ కాలనీ గణేశ్ మండపంలో బుధవారం గణపతి ప్రతిష్టాపన కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఈ కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నేతలు కిలారి మనోహర్, బాపయ్య చౌదరి, రజిని, కిరణ్, రాజు, మోహన్‌రావు, హేమ, చందు, సుబ్బ రాఘవయ్య, నరసింహారావు తదితరులతో పాటు కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిలారి మనోహర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రతిరోజూ ప్రత్యేకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

## గణపతి నవరాత్రులను శాంతియుతంగా జరుపుకుందాం

### వినాయక చవితి శుభాకాంక్షలు

### కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జి రామన్ గౌడ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గణపతి నవరాత్రులను శాంతియుత వాతావరణం లో ఘనంగా జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జి రామన్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని అన్నారు. రసాయనాలు కలిపి కృత్రిమంగా తయారు చేసిన గణపతుల ద్వారా నేల, నీరు , గాలి కలుషితమయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ప్రకృతిని కాపాడి భవిష్యత్ తరాలకు సహజ సిద్ధమైన వాతావరణము అందించేలా ప్రతి ఒక్కరం పూనుకోవాలని కోరారు. నగరంలో జిహెచ్ఎంసి ,హెచ్ఎండిఏ అందిస్తున్న మట్టి గణపతులను భక్తులు తమ ఇండ్లలో ప్రతిష్టించి పూజించాలని తెలిపారు. రూపాలు వేరైనా గణనాథుడు ఒక్కడే అనే విషయాన్ని గుర్తించి ప్రజలు నడుచుకోవాలని ఆయన కోరారు. ప్రజలు శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకొని ఐక్యమత్యంతో ఉండాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ అధికారులు, పోలీస్ అధికారులకు ప్రజలు సహకరిస్తూ ముందుకు వెళ్లాలని కోరారు. హిమాయత్ నగర్ డివిజన్లో గణపతుల మండపాలకు కావలసిన సదుపావిజ్ఞప్తికం ఏర్పడితే కార్పొరేటర్ ఆఫీసును సందర్శించవచ్చునని అన్నారు. ఘన చరిత్ర కలిగిన హిమాయత్ నగర్ డివిజన్లో గణేష్ ఉత్సవాలు చరిత్రలో నిలిచిపోయేలా భక్తులు జరుపుకోవాలని ఆయన కోరారు.

# శివారు కాలనీల స్ట్రోమ్ వాటర్ డ్రైన్ నిర్మాణానికి రాచకాలువ సర్వే

▶▶ త్వరలోనే స్ట్రోమ్ వాటర్ డ్రైన్ పనులు ప్రారంభం ▶▶ లెవల్స్ సరిచూసుకుంటు త్వరితగతిన పనులు పూర్తి చేయాలి ▶▶ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి






వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎపిఆర్ క్రిస్టల్ విల్లాస్ దగ్గర నుంచి మహాలక్ష్మి నగర్ కాలనీ వరకు స్ట్రోమ్ వాటర్ డ్రైన్ నిర్మించేందుకు రాచకాలువను సంబందిత అధికారులు సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ డిఇ శుక్లజ, సర్వేయర్ జ్యోతిలతో కలిసి సర్వే చేశారు. ఈ సందర్బంగా కార్పోరేటర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా శివారు కాలనీల వాసులకు ఇబ్బందిగామారిన స్ట్రోమ్ వాటర్ డ్రైన్ నిర్మాణానికి సర్వే పనులు జరిపించామని, త్వరలోనే స్ట్రోమ్ వాటర్ డ్రైన్ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. వీలైనంత త్వరగా పనులు ప్రారంభించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా లెవ ల్స్ సరి చూసుకుంటు పనులు పూర్తి చేయాలని సంబందిత అధికారులకు కార్పోరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ ఎఇ సతీష్, హైడ్రా ఎస్‌ఐ ముజఫర్, లా అండ్ ఆర్డర్ ఎస్‌ఐ అనిల్, జలమండలి మేనేజర్ సిరివెన్నెల ఇంజనీరింగ్ విభాగం ఎఇ కార్తీక్, కాలనీ సంక్షేమ సంఘాల అధ్యక్షులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదల ఆరోగ్య భద్రతకు వరం : కార్పొరేటర్ దర్పల్లి



కర్మన్ ఘాట్ , మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల ఆరోగ్య భద్రతకు కొండంత అండ గా నిలుస్తుందని జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. లింగోజిగూడ డివిజన్‌కు చెందిన చిగుళ్లపల్లి మాణిక్ ప్రభు హార్ట్ ఎన్‌లార్జ్ మరియు పంపింగ్ సమస్యతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో వారు కార్పొరేటర్ ని సహాయం కోరగా, ఆయన ఆయన వెంటనే స్పందించి ప్రభుత్వ సలహాదారు వేము నరేందర్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించారు. ఎల్ ఓ సి లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా రూ. 5 లక్షల ఆర్థిక సాయం మంజూరు చేపియడం జరిగింది. బాధితుడి నివాసంలో మంజూరైన చెక్కును కార్పొరేటర్ చేతుల మీదుగా బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా దర్పల్లి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని మంత్రివర్గ సభ్యులు పేద ప్రజల ఆరోగ్యానికి అండగా నిలుస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధితో పాటు ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందనీ తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలకు ఎలాంటి ఆటంకం లేకుండా సహాయం అందుతుంది అని పేర్కొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన సాగర్ హౌజింగ్ కాంప్లెక్స్ యూత్ అసోసియేషన్ గణనాథుడి నవరాత్రోత్సవాలు

### ప్రత్యేక పూజలు చేసిన కౌలె జగన్నాదం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాగర్ కాంప్లెక్స్‌లో సాగర్ హౌజింగ్ కాంప్లెక్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి నవరాత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు పూజా కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాద ం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కౌలె అభిషేక్, ప్రధాన కార్యదర్శి కె కిరణ్‌చారి, కె. అమరేశ్వర్, జి. అనిల్‌రాజ్, కడారి కృష్ణ, సంతోష్‌రెడ్డి, జి. సాయిరాహుల్, శ్రీనాద్‌రెడ్డి, వంశీ, అన్వేష్, పవన్‌రావు, జనార్దన్, వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

### వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃరాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల వనస్థలిపురం డివిజన్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్ కోరారు. పురాత న ఇండ్లలో ఉన్న వారు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలన్నారు. నదులు, వాగులు, లోతట్టు ప్రాంతాలు, కల్వర్టులు వంటి ప్రాంతాలకు వెళ్లకూడదని ఆయన సూచించారు. అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటకు రాకూడదని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలన్నారు. రైతులు పొలాలలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలని, విద్యుత్ స్థంభాలను గాని, వైర్లను కానీ తడిచిన చేతులతో తాకకూడదని, నీరు నిలువ ఉన్న విద్యుత్ స్థంభాల దగ్గరకు వెళ్లకూడదని ఈ సందర్భంగా చింతల రవికుమార్ విజ్ఞప్తి చేశారు.

# మట్టి గణపతులను పూజిద్దాం – పర్యావరణ పరిరక్షణకు ముందుకు సాగుదాం



▶▶ అత్తులూరి మల్లికార్జున్ సేవా కార్యక్రమాలు హర్షణీయం ▶▶ మట్టి విగ్రహాల పంపిణీలో చింతల రవికుమార్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం వాస్తవ్యులు, వ్యాపార వేత్త, వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ ఇన్‌చార్జ్ అత్తులూరి మల్లికార్జున కాలుష్య నివారణలో భాగంగా మట్టి వినాయకులనే పూజించాలి, పర్యావరణాన్ని కాపాడుకోవాలనే నినాదంతో తన సొంత నిధులతో మట్టి విగ్రహాలు, లడ్డూలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈనెల 27వ తేదీ ఉదయం వనస్థలిపురంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ రాజకీయ కమిటి చైర్మన్ చింతల రవికుమార్ గుప్తా పాల్గొని మట్టి విగ్రహాలు, లడ్డూలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సమాజ హితం కోరుతు వాసవి క్లబ్ సీనియర్ సభ్యులుగా అత్తులూరి మల్లికార్జున్ చేస్తున్న సేవా కార్యక్రమాలు హర్షణీయమన్నారు పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం మట్టి వినాయకులనే పూజించాలనే ఆకాంక్షతో కాలనీల వాసులకు ఉచితంగా మట్టి విగ్రహాలు, వాటితో పాటు లడ్డూలను కూడా అందజేయడం సంతోషదాయకమన్నారు.

## గణనాధుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలి

▶▶ వరుణ్ డెవలపర్స్ ఘననాధుడి ప్రత్యేక పూజలో
▶▶ స్పూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్



వనస్థలిపురం, మేజర్ న్యూస్ః వినా యక చవితి సంద ర్భంగా వరుణ్ డెవలపర్స్ కార్యాలయ ంలో సిఎండి డా. కె. రమేష్ నాయుడు ఆధ్వర్యంలో వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్టించి ఘనంగా పూజలు నిర్వ హించారు. తొలి పూజ కార్యక్రమానికి స్పూర్తి సేవా సమితి అధ్యక్షుడు కొలిశెట్టి సంజయ్‌కుమార్ పాల్గొని వినాయకునికి పూజించి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం సంజయ్‌కుమార్ మాట్లాడుతూ చేసేది మట్టితో అలంకరించేది ఆకులతో పూజించేది పూలతో నిమజ్జనం చేసేది నీటితో గణపతి అంటే ఆకృతి కాదు ప్రకృతి వినాయక చవితి అన్నారు. విఘ్నాలను తొలగించే వినాయకుడు శుభాలను, విజయాలను అందించాలని ఆకాంక్షించారు. వరుణ్ డెవలపర్స్ కస్టమర్లకు, మార్కెంటింగ్ మిత్రులకు, శ్రేయోభిలాషులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. వినాయకుని ఆశీస్సులతో అందరు బాగుండాలని, ఆనందం, ఆరోగ్యం, అభివృద్ధి నిత్యం వశించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్‌రెడ్డి, సురేష్, సుధాకర్, పాండు, వరుణ్ డెలపర్స్ క్రియేటివ్ హెడ్ సిహెచ్. శ్రీనివాస్, మార్కెటింగ్ డైరెక్టర్స్ సంధ్య, బాల్‌రాజ్, వెంకటేష్, బాలక్రిష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# 3 రోజులు..సేవా కార్యక్రమాలు!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఓ సభ్యుడు బీఆర్ రావు పుట్టిన రోజును 3 రోజుల సేవా వేడుకగా ఆరోగ్య శిబిరాలను నిర్వహించడం విశేషం !! లయనస్ క్లబ్ ఆఫ్ తార్నాక పీడీజీ మల్టిపుల్ ఛైర్ పర్సన్ బీ ఆర్ రావు పుట్టిన రోజు వేడుకలు జరిగాయి. 3 రోజుల సేవా కార్యక్రమాలను నిర్వ హించారు. డిస్ట్రిక్ట్ 320 సీ –డీ ఆధ్వర్యంలో మొదటిరోజు హెల్త్ క్యాంప్( చం పాపేట్ ) నిర్వహించారు.రెండో రోజు కమలానగర్) క్యాన్సర్ అవగాహన కార్య క్రమం నిర్వహించారు.మూడోరోజు ( తార్నాక) ,59మందికి కంటి పరీక్షలు నిర్వహించారు.ఎం ఎస్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ మౌలాలి ఆధ్వర్యంలో బన్సీలాల్ పెట్ హెూమ్ ఫర్ డిసెబుల్డ్ లో ఉన్న వారికి కంటి పరీక్షలు నిర్వహించారు.బీ ఆర్ రావు వినోద్ సాయి సుశీల సుధ మూర్తి సంపత్ దయాకర్ బీ ఎస్ ఎన్ రావు అనిల్ భవాని నిర్మల చక్రధర్ అమరేందర్ ఈ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# కార్యశాలలో గీతామూర్తి!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : బి జె పి నేత గీతా మూర్తి కార్యశాల లో పాల్గొన్నారు.డిల్లీ లో గల బీజేపీ ప్రధాన కార్యాలయం లో సేవా పక్షం కార్యశాల జరిగింది. ఈ కార్యశాల కు దేశం లో గల అన్ని రాష్ట్రాల నుండి ఎంపిక చేసిన ఆ యా రాష్ట్ర కమిటీ హాజరు అయ్యింది. తెలంగాణ బీజేపీ నుండి శాసన మండలి సభ్యులు మల్క కొమరయ్య కన్వీనర్ గా , బీజేపీ మహిళా మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షురాలు, జాతీయ కౌన్సిల్ సభ్యురాలు గీతా మూర్తి కో కన్వీనర్ గ, రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్ గౌడ్, ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ రాజా శేఖర్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గణేష్ సభ్యులుగా పాల్గొన్నారు. ఈ కార్యశాల కు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జే.పి. నడ్డా దిశా నిర్దేశం చేశారు. 75 ఆజాది అమృత్ మహెూత్సవ సందర్భంగా రాబోయే మహాత్మా గాంధీ లాల్ బహుదూర్ శాస్త్రి గార్ల పుట్టిన రోజు వరకు దేశం లోని అన్ని ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు చేయాలని జే.పి. నడ్డా సూచించారు.

# పర్యాటక అతిథ్య రంగంలో కొత్త ధోరణులపై దృష్టి పెట్టాలి

## మంత్రి జూపల్లి కృష్ణారావు






మాదాపూర్,మేజర్ న్యూస్ : పర్యాటక అతిథ్య రంగంలో కొత్త ధోరణులపై దృష్టి పెట్టాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. గురువారం నిథమ్ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్)లో జాతీయ క్రీడా వారోత్సవాలను మంత్రి ప్రారంభించారు. ఆగస్టు 28 నుండి 31 వరకు జరిగే ఈ వారోత్సవాల్లో ఆరోగ్యం, శ్రేయస్సు, సంస్థ అభివృద్ధి అంశాలపై పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది సమూహ యోగాసనాలు, ధ్యానం చేశారు. ఈ శిబిరాన్ని నిథమ్ యోగా శిక్షకురాలు స్మృతి పాండే నిర్వహించారు. అనంతరం మంత్రి జూపల్లి నిథమ్ విద్యార్థులు, అధ్యాపకులతో ఇష్టాగోష్టి నిర్వహించారు.మంత్రి మాట్లాడుతూ, నిథమ్‌ను అగ్రగామి సంస్థగా తీర్చిదిద్దేందుకు విద్యార్థులు, అధ్యాపకులు కృషి చేయాలని సూచించారు. అంతర్జాతీయ విద్యార్థులు, పర్యాటకులను ఆకర్షించేలా నిథమ్‌లో కొత్త విద్యా కార్యక్రమాలు, స్వల్పకాలిక, నైపుణ్యాభివృద్ధి కోర్సులను ప్రవేశపెట్టాలని, విద్యా%-%శిక్షణా పరిధిని విస్తరించాలని, ఉద్యోగ, పారిశ్రామిక అవకాశాలను పెంచాలని దిశానిర్దేశం చేశారు. క్యాంపస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, వాతావరణాన్ని మరింత మెరుగుపరచడానికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు.అలాగే రాష్ట్రంలోని చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యం కలిగిన పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేసి, వాటిని ప్రపంచ స్థాయి బ్రాండింగ్, ప్రచారం కల్పిస్తామని చెప్పారు. పర్యాటక వసతులు, కనెక్టివిటీ మెరుగుపరచడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, పర్యాటక%-%ఆతిథ్య రంగంలో పెట్టుబడులకు అపార అవకాశాలు ఉన్నందున ప్రైవేట్ సంస్థలు కూడా పెట్టుబడులు పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నిథమ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకటరమణ, శ్రీకర హాస్పిటల్స్ సీనియర్ డాక్టర్ పి.ఎల్.ఎన్. పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనగర్ కాలనీలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పర్యటన

## లోతట్టు ప్రాంతాలలో వరద ముంపు డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లోని శ్రీనగర్ కాలనీలో గురువారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న వరద ముంపు, డ్రైనేజీ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం జాయింట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించారు. లోతట్టు ప్రాంతాలలో డ్రైనేజీ నీరు నిలిచిపోకుండా ఉండేందుకు అవసర మైన అన్ని చర్యలను తీసుకోవాలని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, అధికారులను ఆదే శించారు. ఈ కార్యక్రమంలో రైల్వే శాఖ నుండి ప్రాంజల్, కేసరి వాణి, బ్రహ్మానందం, అన్వర్ అహ్మద్, జిహెచ్ఎంసి మల్కాజిగిరి సర్కిల్ ఈఈ లక్ష్మణ్, ఏఈ నవీన్, జలమండ లి జీఎం సునీల్, డీజీఎం ఆశ్రిత, మాజీ కార్పొ రేటర్, బీఆర్ఎస్ నాయకులు ఏకే మురుగేష్, జేఏసీ వెంకన్న, మండలి చిన్నాయాదవ్, సూర్యప్రకాష్, నవీన్ యాదవ్, శ్రీధర్ మేరు, హేమంత్ పటేల్, వేణు, శ్రీధర్, శ్రీనివాస్, వెంక టేష్, రాజు, వాసు, కాలనీవాసులు నయీం, రఫీక్, మోయిన్, రజిని, వైశాలి, సునీత తదితరులు పాల్గొన్నారు.

# పోచారం ప్రాజెక్టు 100 ఏళ్లైనా చెక్కు చెదరలేదు

## కానీ కాళేశ్వరం ప్రాజెక్టుకు పగుళ్లు -పీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్:కామారెడ్డి జిల్లాలోని నాగిరెడ్డిపేట మండలం పోచారం ప్రాజెక్టు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కూడా చెక్కు చెదరకపోవడం పట్ల డాక్టర్ కోట నీలిమ ఆనందం వ్యక్తం చేశారు. ఈ విషయమై అమీర్ పేటలో ఆమె గురువారం మాట్లాడారు.బుధవారం రాత్రి నుంచి కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లినా కూడా 103 ఏళ్ల పురాతనమైన పోచారం ప్రాజెక్టు 1,82,000 క్యూసెక్కుల భారీ వరదను తట్టుకుని సురక్షితంగా నిలబడిందన్నారు.ప్రాజెక్టు ఎంఎఫ్డీ 70,000 క్యూసెక్కుల కంటే ఈ వరద ఎక్కువగా ఉన్నప్పటికీ ప్రాజెక్టు నిలబడడం గర్వకారణంగా,భావోద్వేగంగా ఉందని ఆమె పేర్కొన్నారు.1917లో నిజాం హయాంలో మంచిప్ప చెరువుపై ప్రారంభమైన ఈ పోచారం ప్రాజెక్టు నిర్మాణం 1922లో పూర్తైందన్నారు.రూ. 27.11 లక్షల వ్యయంతో 2.423 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించిన ఈ ప్రాజెక్టు,నిజామాబాద్, మెదక్ జిల్లాల ప్రజల సాగు,తాగునీటి అవసరాలను గడిచిన 103 ఏళ్లుగా తీరుస్తోందని వివరించారు.ఈ ప్రాజెక్టు కింద 10,500 ఎకరాల సాగుభూమికి నీరందుతోందన్నారు. కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు.కేవలం ఆరు సంవత్సరాల క్రితం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో కొద్దిపాటి నీటి ప్రవాహానికే పగుళ్లు వచ్చాయన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై చేసిన ప్రచారం అంతా హంబక్ గా తేలిపోయిందన్నారు.కేసీఆర్ హయాంలో జరిగిన అవినీతికి కాళేశ్వరం నిలువుటద్దమన్నారు.కల్లబొల్లి కబుర్లతో ప్రజలను ఎక్కువ కాలం మభ్యపెట్టలేరనే విషయం కాళేశ్వరం ప్రాజెక్టు డొల్లతనంతో మరోసారి నిరూపితమైందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మితమైన నీటి ప్రాజెక్టులు ప్రజా సంక్షేమం పట్ల తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి తార్కాణమని తెలిపారు.

# గణపయ్యకు ప్రత్యేక పూజలు




హయత్ నగర్, మేజర్ న్యూస్: కొత్తపేట గాయత్రి పురం కాలనీలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణపతి, సాయిబాబా దేవాలయంలోని ఆలయ సలహాదారుడు డాక్టర్ ఏ.ఆర్ గుప్తా ఆహ్వానం మేరకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఆయన సతీమణి స్వప్న వినాయక పూజలు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన ప్రసాదం వితరణ కార్యక్రమంలో భోజనాలు వడ్డించారు. అనంతరం ఉప్పల శ్రీనివాసులు గుప్తా మాట్లాడుతూ వంటశాల కోసం సిమెంట్ ని డొనేట్ చేస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా అన్నప్రసాద వితరణ చేస్తామని అన్నారు. కార్యక్రమంలో గాయత్రి పురం రెసిడెన్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ బాలరాజు, కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ డివిజన్‌లో వరద నీటి కాలువ నిర్మాణ పనుల పరిశీలన



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని కృషి నగర్ నారాయణ కాలేజీ నుండి దీప్తి శ్రీనగర్ కాలనీ వరకు రూ.43 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన నూతన వరద నీటి కాలువ నిర్మాణ పనులను మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ డివిజన్ సీనియర్ నాయకులు రఘునాథ రెడ్డి లు పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ కృషి నగర్ నారాయణ కాలేజ్ నుండి దీప్తి శ్రీనగర్ కాలనీ వరకు వరద ముంపు సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించేందుకు వరద నీటి కాలువ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి, నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూసి, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని అన్నారు.అంతేకాకుండా మియాపూర్, చందానగర్ డివిజన్ పరిధిలోని చుట్టుపక్కల కాలనీ వాసులకు, ప్రయాణికులకు, వాహనదారులకు ఈ కాలువ నిర్మాణం లబ్ధి చేకూర్చుతుందని పేర్కొన్నారు. మియాపూర్ డివిజన్ అభివృద్ధి కోసం గౌరవ పిఎసి చైర్మన్ శ్రీ అరెకపూడి గాంధీ గారి సహకారంతో నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడంలో ఎలాంటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ శ్రీకాంత్ స్పష్టం చేశారు.

# రెబల్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక పూజలు

హయత్ నగర్, మేజర్ న్యూస్: తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునగనూరు గ్రామం ఎస్బిహెచ్ కాలనీ అభయాంజనేయ స్వామి ఆలయంలో రెబల్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాల రాజ్ కుమార్ యాదవ్, వరాల శ్రీకాంత్ రెడ్డి, శివ, విష్ణు, వినయ్, ఆదర్శ్, సాయి, పురుషోత్తం, సమీర్, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య

హెల్పర్స్ కావలెను

ప్రొడక్షన్ డిపార్ట్‌మెంట్ మెషిన్ సెక్షన్‌లో
పనిచేయుటకు హెల్పర్స్ కావలెను

ఆసక్తి గల అభ్యర్థులు
9494662279 / 7382070613
నంబర్లను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# 37 ఏళ్ల వైద్య సేవా పథంలో అపోలో మైలురాయి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: అపోలో ఆసుపత్రి హైదరాబాద్ 37 ఏళ్ల వైద్య సేవల ప్రయాణాన్ని ఘనంగా జరుపుకున్నాయి. "మనం కలిసి మొదలుపెట్టిన ఈ ప్రయాణం, విశ్వాసం %-% విశిష్టత తో కొనసాగుతున్న ప్రయాణం" అనే కాన్సెప్ట్‌తో ఈ వేడుకలు జరిగాయి. 1988లో ప్రారంభమైనప్పటి నుంచి అపోలో ఆసుపత్రి హైదరాబాద్ వైద్య రంగంలో అనేక వినూత్న మార్పులను తీసుకువచ్చాయి. ఆధునిక వైద్య సాంకేతికత, నైపుణ్యం, పేషెంట్ సెంట్రిక్ కేర్‌తో ప్రామాణికతను నిరూపించుకున్నాయి. పలువురు ప్రథమ వైద్య మైలురాళ్లకు ఆవిష్కర్తగా నిలిచిన అపోలో, సమగ్ర వైద్య సేవలలో విశ్వసనీయత సాధించింది. వేడుకల సందర్భంగా "నాతో ఉన్న అపోలో" అనే నాటికను ఆసుపత్రి సిబ్బంది ప్రదర్శించారు. ఈ నాటిక ద్వారా అపోలో ప్రయాణం,రోగుల పట్ల కట్టుబాటు ప్రతిబింబించాయి. ఈ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీతా రెడ్డి విశిష్ట సేవలందించిన సీనియర్ సిబ్బందిని సత్కరించారు. వీరి అంకితభావం అపోలో విజయానికి,ఆరోగ్యరంగంలో నాయకత్వం సాధించడానికి కారణమైఐదని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణా రీజినల్ సీఈఓ తేజస్వి రావు వీరేపల్లి మాట్లాడుతూ, "ఈ మైలురాయి మా విజయాలకే కాదు, మా మీద నమ్మకం ఉంచిన రోగులకు, అంకితభావంతో పనిచేసిన మా వైద్య సిబ్బందికి నివాళి అని . ఆరోగ్యసేవల్లో మనం సృష్టించిన వారసత్వాన్ని కొనసాగిస్తూ, భవిష్యత్తులో కూడా అదే నిబద్ధతతో ముందుకు సాగుతాం అని ఆయన అన్నారు. భవిష్యత్తులో కూడా సాంకేతికత, పరిశోధనలతో సమగ్ర వైద్య సేవలు అందించేందుకు, అందరికీ అందుబాటులో, అపోలో ఆసుపత్రులు కట్టుబడి ఉన్నాయని తెలిపారు. ఈ వేడుకలో ఆసుపత్రి సిబంది వైద్యులు, ఆపరేషన్ టీములు పాల్గొన్నారు. ముఖ్యంగా డీఎంఎస్ డాక్టర్ రవీందర్ బాబు, సీఓఓ హర్కరణ్ సహా సీనియర్ డాక్టర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నేడు భారతీయ విద్యా భవన్‌లో రామ కథా సౌరభం



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 28: పద్మశ్రీ డాక్టర్ జి. పద్మజారెడ్డి నిర్వహిస్తున్న ప్రణవ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కూచిపూడి అకాడమీ 18వ వార్షికోత్సవ వేడుకలు ఈనెల 29వ తేదీ శుక్రవారం భారతీయ విద్య భవన్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు . పద్మజారెడ్డి శిష్య బృందం రామ కథా సౌరభం ప్రదర్శించనున్నారు. కార్యక్రమంలో తెలంగాణ రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్రా వెంకటేశం, బిజెపి తెలంగాణ అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు, ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య, విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా, ఆంధ్రప్రదేశ్ ఆప్కో మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రేఖా రాణి, తెలుగు యూనివర్సిటీ అకాడమిక్ ఎఫైర్స్ డీన్ డాక్టర్ వనజా ఉదయ్ తదితరులు పాల్గొంటారని డాక్టర్ పద్మజా రెడ్డి తెలిపారు. సామాజిక సమస్యలను ఇతివృత్తాలుగా తీసుకుని నృత్య ప్రయోగాలు చేసే డాక్టర్ పద్మజా రెడ్డి ఈసారి శ్రీరాముడి చరిత్రను కూచిపూడి నృత్యాల ద్వారా ప్రదర్శనకు సిద్ధం చేశారు. గతంలో ప్రతిష్టాత్మకమైన కాకతీయం నృత్యంతో పాటు జయహో మూసీ, జాగృతి, నేచర్, లైఫ్ జర్నీ తదితర ఆమె చేసిన నృత్య రూపక ప్రయోగాలు సమాజానికి గొప్ప స్ఫూర్తిని అందించాయి. కార్యక్రమానికి కళాకారులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## గణేష్ నిమజ్జనం ఘట్స్ పరిశీలించిన కమిషనర్ సాబీర్ అలీ, బాచుపల్లి సిఐ సతీష్ కుమార్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : గణేశ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కమిషనర్ సాబీర్ అలీ, బాచుపల్లి సిఐ సతీష్ కుమార్ లు గణేష్ నిమజ్జనం ఘట్స్ ఏర్పాటు పనులను పరిశీలించారు. గురువారం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో పవిత్ర గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ నిమజ్జన ఘట్స్ వద్ద నత్త నడకన జరుగుతున్న పనుల గురించి కమిషనర్ సాబీర్ అలీ దృష్టికి తీసుకెళ్లగా కమిషనర్ వెంటనే స్పందించి బాచుపల్లి పోలీస్ స్టేషన్ ఆఫీసర్ సతీష్ కుమార్, గణేష్ ఉత్సవ సమితితో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించారు. నిజాంపేటలోని శ్రీరాములకుంట, పాపయ్య కుంట, బాచుపల్లి లోని పెద్ద చెరువు వద్ద జరుగుతున్న పనుల ఏర్పాటును పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత ఆఫీసర్లకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే నిమజ్జనం సాఫీగా సాగడానికి గణేష్ ఉత్సవ సమితి, హిందూ నాయకుల నుండి పలు సూచనలు సలహాలు తీసుకోవడం జరిగింది. ఈ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు మాట్లాడుతూ బాచుపల్లి క్రాస్ రోడ్ వద్ద జరుగుతున్న ఫ్లైఓవర్ నిర్మాణం వల్ల ట్రాఫిక్ రద్దీ ఏర్పడిందని వివిధ కాలనీల నుండి నిమజ్జనగాట్ల చేరుకునే దారిలో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా నిమజ్జన సమయంలో ట్రాఫిక్ ను మళ్లించాలని, వన్ వే ఏర్పాటు చేయడంతో పాటుగా వివిధ చెరువుల వద్ద క్రైన్స్ తో చెత్తను వెంటనే తీసివేయాలని విన్నవించారు. కమిషనర్ అండ్ సిఐ సానుకూలంగా స్పందించి ఏర్పాట్లు పర్యవేక్షించినందుకు నిజాంపేట హిందూ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి నిజాంపేట్ కార్పొరేషన్ కన్వీనర్ మందపాటి శ్రీధర్ రెడ్డి, స్థానిక నాయకులు నరేంద్ర చౌదరి, బిక్షపతి యాదవ్, సుమన్ రావు, రవి యాదవ్, సచిన్, సంతోష్, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# 92.7 బిగ్ ఎఫ్ఎమ్ ఆధ్వర్యంలో జరిగిన 'బిగ్ గ్రీన్ గణేశా' వేడుకలు

## హాజరైన ప్రముఖ గేయ రచయిత, ఆస్కార్ విజేత చంద్రబోస్




అమీర్ పేట,మేజర్ న్యూస్:'92.7 బిగ్ ఎఫ్ఎమ్' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'బిగ్ గ్రీన్ గణేశా' వేడుకలు కోలాహలంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలకు ప్రముఖ ఆస్కార్ విజేత, సినీ గేయ రచయిత చంద్రబోస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పర్యావరణ పరిరక్షణ సందేశంతో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో చంద్రబోస్ పాల్గొని సందడి చేశారు. 18వసారి నిర్వహిస్తున్న '92.7 బిగ్ ఎఫ్ఎమ్' ప్రధాన కార్యక్రమం 'బిగ్ గ్రీన్ గణేశా' ఈ ఏడాది మరింత ఘనంగా తిరిగి వచ్చింది. ఈ కార్యక్రమం పండుగఉత్సాహాన్ని ,పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని మిళితం చేసింది. గణేశ్ చతుర్థి వేడుకల్లో పర్యావరణ అనుకూల పద్ధతులను పాటించమని ఈ ప్రచారం మరోసారి భక్తులను ప్రోత్సహించింది. ఈ వారం రోజుల ఉత్సవాల్లో సందర్శకులు ఉత్సాహంగా పాల్గొంటారు. వినోదాత్మక ఆటలు,పోటీలు, ఇంటరాక్టివ్ సెషన్స్ వంటి వివిధ కార్యక్రమాల ద్వారా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తారు. ప్రముఖ సెలబ్రిటీలు,92.7 బిగ్ ఎఫ్ఎమ్ ఆర్జేలు కూడా ఈ వేడుకల్లో పాల్గొని, భక్తులతో కలిసి పూజలు చేసి,పర్యావరణహిత పండుగల ప్రాముఖ్యతను చాటిచెబుతారు. ఈ కార్యక్ర మానికి వచ్చిన ముఖ్య అతిథి చంద్రబోస్ ప్రత్యేక పూజలు చేసి ,పండుగలను బాధ్యతాయుతంగా జరుపుకోవాల్సిన ప్రాముఖ్యత గురించి తన ఆలోచనలను పంచుకున్నారు. ఆయన ప్రసంగం వీక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం వారితో కలిసి పండగ జరుపుకోవడంతో అక్కడ మరింత ఉత్సాహపూరిత వాతావరణం నెలకొంది. ఈ వేడుకలు అక్కడున్న వారందరికీ మధురమైన జ్ఞాపకాలను అందించాయి.

# సుబ్బరాయ శర్మకు సత్కారం. !!




ఎస్ వీ రామారావు సినీ విజ్ఞాన విశారధుడు అని వక్తలు కొనియాడారు. చంద్ర మౌళేశ్వర రావు కాళేశ్వరమ్మ ( ఎస్ వీ తల్లిదండ్రులు) జ్ఞాపకార్థం టీవీ నటుడు యు.సుబ్బరాయ శర్మకు ఈశ్వర పురస్కారాన్ని ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు. డా. పాలకుర్తి మధుసూధన రావు డా. కోట్ల హనుమంతరావు కళా వీ ఎస్ జనార్ధన మూర్తి పి.రాజేంద్రకుమార్ తులసి బాల కృష్ణ డి. రామ కోటేశ్వర రావు లు అతిధులుగా హాజరయ్యారు. కిన్నెర రఘురాం ఈ వేడుకను త్యాగరాయ గానసభలో నిర్వహించారు.:**ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## బీజేపీ సెంట్రల్ జిల్లా జనరల్ సెక్రటరీగా ప్రేమ్ కుమార్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ జనరల్ సెక్రటరీ గా జూబ్లీహిల్స్ బిజెపి సీనియర్ నాయకులు ప్రేమ్ కుమార్ ని నామినేట్ చేస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. ప్రేమ్ కుమార్ ఎంపికపైన పలువురు అభినందనలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా అని, వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపే లక్ష్యం గా పనిచేస్తాం అని ప్రేమ్ కునార్ పేర్కొన్నారు.

## సఫిల్ గూడ చెరువులో నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సఫిల్ గూడ చెరువును గురువారం కార్పొరేటర్ శ్రవణ్ సందర్శించా రు. ఈ చెరువు వద్ద వినాయక విగ్రహాల నిమర్జన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. బేబీ పాండ్ లో మంచి నీటి శాతాన్ని పెంచాలని ఆయన అధికారులకు సూచించారు. అదే విధంగా టాయిలెట్స్ రిపేర్స్ పూర్తి స్థాయిలో కాలేదని, వెంటనే చేపట్టాలని ఆయన కోరారు.

## సభ్యులు ఐకమత్యంతో ఉండాలి : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు ఐకమత్యంతో ఒకతాటిపై ఉండి పనిచేసినప్పుడే మరింత అభివృద్ధి చెందు తుందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. గురువారం కుత్బు ల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని 130 సుభాష్ నగర్ డివిజన్,మోడీ బిల్డర్ (ఎస్ఆర్ నాయక్ నగర్) అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు మాజీ ఎమ్మెల్యే నివాసం వద్ద కలిశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మోడీ బిల్డర్ ఎస్ ఆర్ నాయక్ నగర్ అపురూప కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంత రం ఆయన మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి కృషి చెస్థానానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ధనుంజయ్, సెక్రటరీ చందు, ట్రెజరర్ జెసి రెడ్డి, ఉపాధ్యక్షులు శైలజ, కాలనీ సభ్యులు సౌరబ్ సింగ్, మోహన్ జా, కులకర్ణి, ఉదయన్, ఉషాకల్యాణి, జి. రాజు, వెంకట్, గణేష్, రషీదా తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
29 ఆగస్టు 2025

# తెలంగాణ ఆహార పరిశ్రమకు ప్రోత్సాహం

- ఘనంగా జరిగిన హైబిజ్ టీవీ ఫుడ్ అవార్డ్స్ ● అభినందనలు తెలిపిన పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- ముగ్గురికి లెజెండ్ పురస్కారాలతో పాటు ఫుడ్ ఇండస్ట్రీలో 50కి పైగా అవార్డులు అందజేత



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: హై బిజ్ టీవీ ఫుడ్ అవార్డ్స్ 4వ ఎడిషన్ విజయవంతంగా జరిగింది. ఆగస్ట్ 26న హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ నొవాటల్‌లో అట్టహాసంగా ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉన్న తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, వీడియో ద్వారా సందేహాన్ని అందించారు. ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాన్ని నిర్వహించినందుకు హైబిజ్ టీవీకి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. తెలంగాణ సంస్కృతిని ప్రపంచదేశాలకు తెలియజేయడానికి, తెలంగాణ లో పర్యాటకం అభివృద్ధి చెందడానికి ఇలాంటి కార్యక్రమాలు అవసరమని వెల్లడించారు. ఇక, ఈ కార్యక్రమంలో, ఓబ్రీస్ సంస్థ నుండి రవికుమార్, వివాహ భోజనంబు నుండి వెంకట రామరాజు, సింప్లీ సౌత్ నుండి షెఫ్ చలపతి రావులు లెజెండ్ పురస్కారాలు అందుకోగా, ఫుడ్ ఇండస్ట్రీ నుండి పలు కేటగిరీల్లో మరో 50 మందికి పైగా అవార్డులు సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన టిజిటిడిసీ ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, సెలబ్రిటీ గెస్ట్‌గా మిస్ యూనివర్స్ తెలంగాణ కష్వీ,పి. చంద్రశేఖర రెడ్డి,సీనియర్ వైస్ ప్రెసిడెంట్,సేల్స్, మార్కెటింగ్ -జెమినీ ఎడిబుల్స్, ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ .. అవార్డుగ్రహీతలకు అభినందనలు తెలిపారు. ఈ ఈవెంట్‌లో మేనేజింగ్ డైరెక్టర్ - హైబిజ్ టీవీ ఎం. రాజ్ గోపాల్, మేనేజింగ్ డైరెక్టర్ - హైబిజ్ టీవీ ఎల్.ఎల్.పి, తెలుగు నౌ డాక్టర్ జె. సంధ్యారాణి తదితరులు హాజరయ్యారు.

# విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: వినాయక చవితిని పురస్కరించుకొని ఎల్బీనగర్ లో అజాద్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గణనాథుడి మొదటి రోజు పూజ అసోసియేషన్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. మొదటిరోజు పూజకు వివిధ కాలనీ నుండి భక్తులు భారీగా హాజరయ్యారు. 27ఏండ్లుగా ఆజాద్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నామని, ఇక్కడకు భక్తులు ప్రతిరోజు బారులు తీరతారని ఆజాద్ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు శ్రీకాంత్, మల్లికార్జున్, ప్రవీణ్, వినోద్, ప్రశాంత్, తీగల సురేష్, రిషి, రాఘవేంద్ర, కిరణ్, సాయి, సాయి భగవాన్, బిట్టు ఈశ్వర్ పాల్గొన్నారు.

## హిందీనగర్‌లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి-షాదీముబారక్ చెక్కులను అందజేసిన ఏమ్మెల్యే టి. రాజాసింగ్




అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్: నాంపల్లి మండల పరిధి జాంబాగ్ డివిజన్ వార్డు కార్యాలయంలో గురువారం నాంపల్లి మండల తహసిల్దార్ మహ్మద్ నయీముద్దీన్ పర్యవేక్షణలో, డిప్యూటీ తహసిల్దార్ విశ్వేశ్వర్‌రావు ఆధ్వర్యంలో హిందీనగర్ స్పోర్ట్స్ స్టేడియంలో గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్ చేతులమీదుగా లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి-షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏమ్మెల్యే టి. రాజాసింగ్ మాట్లాడుతూ ఆడ పిల్లల పెళ్ళిలను చేసేందుకు అధిక ఖర్చులు అవుతుండడంతో,వారి తల్లిదండ్రులమీద పడిన ఆర్థిక భారాన్ని కొంతమేరకు భరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కళ్యాణలక్ష్మి-షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టి,ఆర్థిక సహాయాన్ని అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గోషామహల్ డివిజన్ కార్పొరేటర్ లాల్‌సింగ్,మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అశ్విన్‌కుమార్‌తోపాటు మండల జూనియర్ అసిస్టెంట్లు,లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి పరిధిలో 74 కృత్రిమ నిమజ్జన కేంద్రాలు

## నిమజ్జనం సజావుగా జరిగేందుకు జీహెచ్ఎంసీ ప్రత్యేకంగా ఏర్పాట్లు







హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):గణేష్ ప్రతిమల నిమజ్జన కార్యక్రమం సాఫీగా, వేగంగా జరిగేలా చూసేందుకు జీహెచ్ఎంసీ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 74 కృత్రిమ నిమజ్జన కేంద్రాలను ఏర్పాటు చేసింది. ప్రతి నిమజ్జన పాండ్ వద్ద ఒక ఇంచార్జీ అధికారి సర్కిక్ కు నోడల్ అధికారి తో పాటు ఓవరాల్ ఇంచార్జీ గా సంబంధిత డిప్యూటీ కమీషనర్, శానిటేషన్ సిబ్బంది సరిపోను క్రేన్లు, కంట్రోల్ రూమ్, మెడికల్ క్యాంపు, ఎప్పటి కప్పుడు వ్యర్థాలను తొలగించేందుకు శానిటేషన్ సిబ్బంది తో పాటుగా వాహనాలను ఏర్పాటు చేసి సాఫీగా నిమజ్జనం జరిగేలా సిబ్బంది మూడు షిఫ్ట్ లలో పని చేస్తారు నిరంతర విద్యుత్ సరఫరా త్రాగునీటి వసతి ఏర్పాటు చేయనున్నారు.హుస్సేన్ సాగర్, సరూర్ నగర్ చెరువు, ఐడిఎల్ చెరువు, సఫిల్‌గూడ చెరువు, సున్నం చెరువు సహా 20 ప్రధాన చెరువులతో పాటు ఈ 74 కృత్రిమ కుంటలలో నిమజ్జనం జరుగనుంది. తద్వారా ప్రధాన చెరువుల పై ఒత్తిడి తగ్గించడమే కాకుండా సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా సమీపంలో గణేష్ విగ్రహాల నిమజ్జనం కు ప్రజల సౌకర్యం కోసం విస్తృతంగా కృత్రిమ నిమజ్జన పాండ్ లను జిహెచ్ఎంసి ఏర్పాటు చేసింది.

లిజీహెచ్ఎంసీ పరిధిలోని ఏర్పాటు చేసిన 74 కృత్రిమ నిమజ్జన కేంద్రాలు వివరాలు

**లితాత్కాలిక పోర్టబుల్ వాటర్ ట్యాంకులు - 24**

%1. ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, ఏ.ఎస్.రావు నగర్ , 2. సచివాలయ నగర్, ఆఫీసర్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ గ్రౌండ్స్ , 3. ఎం.ఆర్.ఓ.ఆఫీస్, హయత్‌నగర్

4. క్రికెట్ గ్రౌండ్, స్విమ్మింగ్ పూల్ పక్కన, సుష్మా థియేటర్, వనస్థలిపురం, 5. గవర్నమెంట్ కాలేజ్ గ్రౌండ్, మున్సిపల్ ఆఫీస్ వెనుక , 6. శివాలయం గ్రౌండ్, రియాసత్నగర్, 7. లక్ష్మణేశ్వర ప్లేగ్రౌండ్, జంగం మెట్ , 8. రామ్ లీలా గ్రౌండ్, చింతల్ బస్తీ, 9. %దాదీూ% గార్డెన్ ఎదురుగా, 100 అడుగుల రోడ్డు,

**10 . నాంపల్లి ఎగ్జిబిషన్ాగ్రౌండ్ా- 2**

11. అమీర్‌పేట్ ప్లేగ్రౌండ్

**లితాత్కాలిక ఎక్స్కవేషన్ాపాండ్లు - 23**

1. దేవేందర్ నగర్ రోడ్ , 2. హుడా భారతి నగర్ పార్క్, జెడ్.పి.రోడ్, హస్తినాపురం, 3. ఎన్.టి.ఆర్.నగర్ వెజిటబుల్ మార్కెట్ , 4. ఫ్రెండ్స్ కాలనీ షటిల్ కోర్ట్, 5. ఎస్‌బిహెచ్ కాలనీ, సైదాబాద్ ,6. బతుకమ్మ బావి, కందికల్ గేట్, గౌలిపురా, 7. వైశాలి నగర్, ఇస్సాదాన్ 8. నర్సాబైకుంట, మైలార్దేవ్‌పల్లి

9. సంజీవిని హిల్స్, మూసీ నది పక్కన, ఉప్పర్ పల్లి

**బేబీ పాండ్లు (శాశ్వతమైనవి) - 27లి**

లిఎల్.బి.నగర్ జోన్ లో1.చర్లపల్లి చెరువు, 2. కాప్రా చెరువు3. నల్ల చెరువు 4.నాగోల్ చెరువు , 5.మన్సూరాబాద్ పెద్ద చెరువు

లిచార్మినార్ జోన్ లో 6. పాఠి కుంట7. రాజన్న బావి, లిఖైరతాబాద్ జోన్ లో8. నెక్నాంపూర్9. నెక్లెస్ రోడ్ , 10. దుర్గం చెరువు11. మల్కం చెరువు12. నల్లగండ్ల చెరువు13. గోపి చెరువు , లిశేరిలింగంపల్లి జోన్ లో14. గంగారం చెరువు15. కైదమ్మ కుంట16. గురునాథం చెరువు17. రాయ సముద్రం

**కూకట్ పల్లి జోన్ాలో 18. ముల్కత్వ చెరువు**

19. ఐడీఎల్ బేబీ పాండ్, బాలాజీ నగర్, మూసాపేట్, 20. బోయిన్ చెరువు బేబీ పాండ్ 21. ప్రగతి నగర్ బేబీ పాండ్, ఆల్విన్ కాలనీ, హైదర్నగర్ 22. వెన్నెల గడ చెరువు 23. లింగం చెరువు, సురారం (మైసమ్మ దేవాలయం పక్కన) 24. కొత్త చెరువు, అల్వాల్ దేవాలయం

**లిసికింద్రాబాద్ాజోన్ాలో 25. సంజీవయ్య పార్క్**

26. సఫిల్‌గూడ 27. బండ చెరువు

## సౌది అరెబియాలోని ఉమ్రా యాత్రలో ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్న టిఎన్‌జివోస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: టిఎన్‌జివోస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎస్. ముజీబ్‌హుస్సేనీ ఈనెల 26వ తేదిన కుటుంబ సభ్యులతోకల్సి సౌది అరెబియాలోని ఉమ్రాహ్ యాత్రకు బయలుదేరి,అక్కడ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా కాబా ప్రార్ధన స్థలంలో ముజీబ్‌హుస్సేనీ ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,రాష్ట్ర మంత్రివర్యులు,నాయకులు సుఖ,సంతోషాలతో ఉండాలని మనసారా అల్లాహ్‌ను ప్రార్థించడం జరిగిందన్నారు. సకాలంలో వర్షాలు పడుతున్నందుకు రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని,ఉద్యోగుల కోరికలు అన్ని అతి త్వరలో నేరవేరాలని ఆయన అల్లాను ప్రార్థించారు. టిఎన్‌జివోస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,కేంద్ర సంఘం నేతలు,33 జిల్లాల ప్రతినిధులు తదితరులు ఆయుఆరోగ్యాలతో ఉండాలని,దేశం,రాష్ట్రం మరింత అభివృద్ధిచెంది అన్నిరంగాల్లో ముందుకు వెళ్ళాలని అల్లాను ప్రార్థించినట్లు ఆయన చెప్పారు.

# నిమజ్జన ఘాట్లను పరిశీలించిన కమిషనర్, సీఐ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధిలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పెద్ద చెరువు నిమజ్జన ఘాట్లను గురువారం నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ సాబీర్ అలీ, బాచుపల్లి సీఐ సతీష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేశ నిమజ్జనానికి ఇబ్బందులు తలెత్తకుండా అవస రమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. నిమజ్జనం ఘాట్ వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్బంగా కుత్బుల్లాపూర్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ అసెంబ్లీ కన్వీనర్ గిరి వర్ధన్ రెడ్డి, కోకాన్వీనర్లు ఆకుల సతీష్, నిజాంపేట్ మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి , బాచుపల్లి కన్వీనర్ సుబ్బారావు, నిజాంపేట్ కన్వీనర్ రచ్చ చక్రధర్, ప్రగతి నగర్ కన్వీనర్ అరుణ్ లు స్థానిక సమస్యలపై చర్చించడం జరిగింది. బాచుపల్లి మెయిన్ రోడ్ నుండి చెరువుకి వెళ్లే దారిలో కల్వర్ట్ పని తొందరగా పూర్తి చేయాలనీ తెలియజేశారు. నిమజ్జనం ప్రాంతంలో అడ్డంగా ఉన్న కేబుల్ వైర్ల ఎత్తు పెంచమని కోరారు. అదేవిధంగా క్రేన్స్ ఏర్పాటు, ట్రాఫిక్ ఏర్పాట్ల గురించి చర్చించడం జరిగింది.

# గణనాథుల మండపాల్లో ప్రత్యేక పూజలు

## ఎమ్మెల్యే మాధవరం, కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ సబిహాబేగం, మేడ్చల్‌జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్ గురువారం డివిజన్ పరిధిలోని గాయత్రీనగర్, శ్రీ వివేకానంద నగర్‌లలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపాలను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గణనాథుల పండుగను ప్రజలు సంతోషంగా అందరూ కలిసి మెలిసి ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. అనంతరం శ్రీ వివేకానంద నగర్‌లో కార్పొరేటర్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అక్కడ సమస్యలను తెలుసుకుని సత్వరమే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లింగాల ఐలయ్య, కో–ఆర్డినేటర్ వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి, వివి నగర్ అధ్యక్షుడు బొల్లు శ్రీనివాసరావు, కృష్ణారావు, యాదవరెడ్డి, రోణంకి జగన్నాథం, జ్ఞానేశ్వర్, మదుసుదనాచారి, సంజీవరెడ్డి, తుంగం శ్రీనివాస్, లక్ష్మణ్‌గుప్తా, కృష్ణారెడ్డి, రోశయ్య, కాశినాథ్ చారి, శ్రీనివాస్‌రెడ్డి, కమ్మరి శ్రీనివాస్, జితేందర్, అగతముడి రమేష్, శేషారావు, సనపాల కృష్ణమూర్తి, ప్రసన్నాంజనేయులు, అంకమరావు, గోపి, నాగేష్ యాదవ్, బుచ్చిరెడ్డి, యోగిరాజ్, పార్వతమ్మ, లక్ష్మి, అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించిన సెంట్రల్ జోన్ డి.సి.పి. కె. శిల్పవల్లి






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ నగరంలో గణేష్ ఉత్సవం భక్తిశ్రద్ధలతో,ఉత్సాహంగా నిర్వహించబడుతుందని,ఈ వేడుకలు శాంతియుతంగా,సురక్షితంగా,నియమ నిబంధనలు పాటిస్తూ జరగాలని తాము కోరుకుంటున్నట్లు,పోలీసులనుంచి అవసరమైన సహాయం అందుతుందని,అందుకు నిర్వాహకులుకూడ విధి నిర్వహణలోనున్న తమ పోలీసులకు పూర్తిగా సహకరించాలని సెంట్రల్ జోన్ డి.సి.పి. కె. శిల్పవల్లీ అన్నారు. మంగళవారం సెంట్రల్ జోన్ డి.సి.పి.పరిధిలో ఏర్పాటు చేసిన మండలపాల నిర్వాహకుల సమావేశంలో ఆమె పాల్గొని,ప్రత్యేకంగా వారికి తగిన సూచనలు,సలహాలు అందించారు. ఈసందర్భంగా డి.సి.పి. శిల్పవల్లీ మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్టనుంచి నిమజ్జనంవరకు మండపాల్లో వాలంటీర్లు 24 గంటలు ఉండాలని,మండపాల్లో ఫైర్ ఎక్స్టింగ్విషర్లు,ఇసుక బిందెలు తప్పని సరిగ్గా ఉండాలని,విద్యుత్ కనెక్షన్లు సురక్షితంగా ఉండాలన్నారు. ఎం.సి.బి.లు వాడాలని,మండపంవద్ద పటిష్టమైన ప్రదేశంలో మాత్రమే నిర్మించాలని, మండపాల్లో సి.సి. కెమెరాలు తప్పని సరిగ్గా ఉండాలని,రాత్రి వేళల్లో మండపం ఖాళీగా ఉండకూడదన్నారు.నగదు,అభరణాలు,ఇతర విలువైన వస్తువులు భద్రంగా ఉంచాలన్నారు. మండపాలవద్ద భక్తుల రద్దీని పురస్కరించుకుని ప్రత్యేకంగా బారికేడ్లు,క్యూ లైన్‌లను,ప్రవేశం,నిష్క్రమణ మార్గాలను వేర్వేరుగా ఉండాలని,పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్,సైన్ బోర్డులు తప్పని సరిగ్గా ఉండాలన్నారు.మండపాల్లో కేవలం ధార్మిక,సాంస్కృతిక కార్యక్రమాలకే అనుమతి ఉంటుందని,శబ్ద కాలుష్య నియమాలు తప్పని సరిగ్గా పాటించాలని,అసభ్యకరమైన కార్యక్రమాలు,రెచ్చగొట్టే ప్రసంగాలు పూర్తిగా నిషేధించడం జరిగిందని,కేవలం భక్తి,సంస్కృతి ప్రతిబింబించేలా ఉండాలని ఆమె సూచించారు. ఒక విగ్రహానికి ఒక వాహనం మాత్రమే అనుమతి వాహనం,విగ్రహ పరిమాణానికి సరిపడేలా ఉండాలని,డి.జె.లు,అధిక శబ్ద పరికరాలు,ఫైర్ క్రాకర్స్ పూర్తిగా నిషేధం,మద్యం,మత్తు పదార్థాల ప్రభావంలో ఊరేగింపులో పాల్గొనరాదన్నారు. కర్రలు,కత్తులు,అగ్ని కారక వస్తువులను పూర్తిగా నిషేధించినట్లు, ఇతరులపై రంగులు చల్లడం, రాజకీయ/రెచ్చగొట్టే నినాదాలు నిషేధించడం జరిగిందన్నారు. అన్ని మండపాలను విద్యుత్ లైన్ల కింద లేదా ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర ఏర్పాటు చేయరాదని,ప్రతి మండపంలో తప్పనిసరిగ్గా ఈ.ఎల్.బి.సి.బి.,ఎం.సి.బి.లు ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. వైరింగ్ తప్పనిసరిగ్గా లైసెన్స్ పొందిన ఏలక్ట్రిసియన్ ద్వారానే చేయాలని, వైరింగ్‌లో ఏక్కడా జాయింట్లు ఉండకూడదని, కనెక్టు అయిన లోడుకు తగిన రెటెడ్ కేబుల్ వైర్లు,సరైన ఇన్సులేషన్‌తో ఉపయోగించాలన్నారు. సర్వీస్ కెబుల్స్ హుకింగ్ చేయరాదని,విద్యుత్ వైఔర్లు ఇపున పైప్‌లకు తగలకుండా చూసుకోవాలని, వైర్లు నేలమీద వేయరాదని,ఈ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డి.సి.పి.తెలిపారు. సరైన ఏర్తింగ్‌తో 3 పిన్ ప్లగ్‌లు మాత్రమే వాడాలని, మండప నిర్మాణంలో ఇనుప పైపులు వాడితే వాటిని ఇన్సులేషన్ పదార్థంతో కవర్ చేయాలని,సర్వీస్ వైరు,పోల్‌కు ఫిక్స్‌చేసిన తర్వాత లైన్‌మెన/జెఎల్‌ఎం అనుమతి లేకుండా మార్పులు చేయరాదన్నారు. ఇన్వర్టర్ లేదా జనరేటర్ వాడితే రిటర్న్ కరెంట్ రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,పోలీసులు సూచించిన నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటించి,అందరి సమిష్టి కృషి,సమన్వయంతో ప్రశాంత,శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగిసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని డి.సి.పి. కె.శిల్పవల్లీ కోరారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ అడిషనల్ డి.సి.పి. బి. ఆనంద్,ఏ.సి.పి.లు,ఇన్‌స్పెక్టర్లు, ఎస్.ఐ.లు,మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## బేగంబజార్ స్వస్తిక్ మిర్చి సమీపంలోగల శిథిలావస్థకు చేరిన భవనాన్ని కూల్చివేసిన బల్దియా గోషామహల్ సర్కిల్–14 టౌన్ ప్లానింగ్ అధికార సిబ్బంది



సిటీ బ్యూరో,మేజర్‌న్యూస్ః బేగంబజార్ స్వస్తిక్ మిర్చి సమీపంలోగల శిథిలావస్థకు చేరిన భవనాన్ని బల్దియా గోషామహల్ సర్కిల్–14 టౌన్ ప్లానింగ్ ఏ.సి.పి. పర్యవేక్షణలో,సెక్షన్ ఆఫీసర్ మహేందర్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం ప్రత్యేకంగా గోషామహల్ పోలీసు ఎస్.ఐ. అనందయ్ పోలీసు సిబ్బంది,టౌన్ ప్లానింగ్ సిబ్బందితోకల్సి జె.సి.బి.తో కూల్చివేశారు. ప్రారంభంలో భవన టెనంట్‌కు,బల్దియా టౌన్ ప్లానింగ్ అధికారిమధ్య కూల్చివేత విషయంలో కాస్త వాగ్వివాదం చోటుచేసుకుగా, తిరిగి పరిస్థితి సద్దుమణిపోవడంతో, ప్రశాంత వాతావరణంలో బల్దియా టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ జె.సి.బి.తో గోడలను పూర్తిగా కూల్చివేశారు. గత చాలా ఏళ్లుగా శిథిలావస్థకు చేరిన భవనాన్ని కూల్చివేయాలంటూ భవన యాజమాని టౌన్ ప్లానింగ్ అధికారులకు విన్నవించగా, అందుకు వారు ఈ భవనంమీద టెనంట్ బల్దియామీద కోర్టులో కేసు వేశారని,ఈ కేసు కోర్టులో ఉందంటూ కూల్చివేతను నిలిపివేశారు. అయితే ఇప్పటికే బేగంబజార్‌లో పలు పాత శిథిలావస్థకు చేరిన భవనాలను టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. అయితే ఈ భవనం కూల్చివేతలో కాలయాపన జరగడంతో, ఏట్టకేలకు భవన యాజమాని నేరుగా కోర్టును ఆశ్రయించారు. సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జి ఈ కేసుపై సీరియస్ అయి,బల్దియా టౌన్ ప్లానింగ్ సిసిపిని ఆదేశించి, శిథిలావస్థకు చేరిన భవనాన్ని వెంటనే కూల్చివేయాలంటే ఆదేశించడంతో,గోషామహల్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు పోలీసు బలగాలతో జె.సి.బి.తో శిథిలావస్థకు చేరిన పాత భవనాన్ని కూల్చివేశారు.



## మధురా నగర్ కాలనీ బీజేపీ కార్యాలయంలో విఘ్నేశ్వరునికి పూజలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: మధురానగర్ కాలనీలోని బీజేపీ ఆఫీస్‌లో మేకల కీర్తి హర్ష కిరణ్ మండపాన్ని ఏర్పాటు చేసిన బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆ గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అందరికి సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, నిరాటంకంగా సకల శుభాలు కలిగించాలని వేడుకొన్నారు. పూజలో కంటెస్ట్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి సుజాత దంపతులు, హన్మంత్ ముదిరాజ్, రాజు సాగర్, సత్యనారాయణ, అర్వింద్, శ్యామ్, రాజకుమార్, వనమాల శ్రీనివాస్, బిక్షపతి, క్రాంతి, రాజు, నాగరాణి, యాదమ్మ, మమత, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం

### చెట్లు నాటుదాం... కాలుష్యాన్ని కట్టడి చేద్దాం

### డాక్టర్ పి.వి.రవిశేఖర్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : వినాయక చవితి పర్వదినాన్ని పర్యావరణ రహితంగా జరుపుకోవాలని వెంగళరావునగర్ కాలనీ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్, చీఫ్ అడ్వైజర్ డాక్టర్ పి.వి.రవి శేఖర్‌రెడ్డి అన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని డాక్టర్ రవిశేఖర్ రెడ్డి బుధవారం సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మట్టి గణపతులతో పాటు చెట్లను పంపిణీ చేశారు. మట్టి విగ్రహాలను నీటి బకెట్‌లో నిమజ్జనం చేసి ఆ నీటిని చెట్లకు పోయాలని రేపటి స్వేచ్ఛా వాతావరణాన్ని నిర్మిద్దామని రసాయన పరమైన కాలుష్య భూతాన్ని నిషేదిద్దామని పిలుపునిచ్చారు. అందుకే మట్టి గణపతులతో పాటు చెట్లను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వెంగళరావునగర్ కాలనీ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎమ్.రంగారావు, వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ టి.వి రెడ్డి, ట్రెజరర్ న్యాయవాది లక్ష్మీకాంత రావు, నాగరాజు, గురునాథరావు, కాలనీ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన నాగులూరి సాయిబాబా




సీతాఫలమండి, మేజర్ న్యూస్: చిలకలగూడా ప్రముఖ పారిశ్రామికవేత్త, టిపిసిసి ఉపాధ్యక్షుడు, సాయిబాబా సామెత ఆంజనేయ స్వామి ఆలయ ముక్యులు, బుధవారం రోజున భక్తులకు వినాయక విగ్రహాలను అందజేశారు. అనంతరం రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

### తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం దిశగా అడుగులు వేస్తుంది

### వేజెండ్ల కిషోర్ బాబు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్లు అన్న మహత్తర ఆశయంతో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల గుండెల్లో గూడు కట్టుకుందనడంలో సందేహం లేదని, తెలుగు ప్రజల అభ్యున్నతి, ఆత్మగౌరవం లక్ష్యంగా పని చేస్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని, తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం దిశగా అడుగులు వేస్తున్నదని వేజెండ్ల కిషోర్ బాబు అన్నారు. పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ శాసన సభ్యులైన బక్కని నరసింహులు ఆధ్వర్యంలో గురువారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో వినాయక చవితి పర్వదినం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ గణపతి పూజా కార్యక్రమంలో టీటీడీ పాలక మండలి సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి, ఇతర తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి తెలుగుదేశం పార్టీ, పెద్దపల్లి పార్లమెంట్ పరిశీలకులు, మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేజెండ్ల కిషోర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో తెలుగుదేశం పార్టీపై ఇప్పటివరకు జరిగిన కుట్రలను, నీలాపనిందలను పటాపంచలు చేసి పునర్వైభవం ప్రసాదించాలని ప్రార్థించడం జరిగిందన్నారు.